కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 17, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ భరోసా



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

16లో..

# డబ్బులకై ఎదురుచూపులు



- పది నెలలు గడిచినా అందని పదవి విరమణ బెనిఫిట్స్
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న పెన్షనర్లు
- జిల్లాలో 600 మందికి పైగా ఉద్యోగుల, ఉపాధ్యాయుల, అధికారుల పదవీ విరమణలు.
- జిల్లాలో పెన్షనర్లకు రావలసిన బెనిఫిట్స్ డబ్బులు రూ.450 కోట్ల పైననే
- కుటుంబ అవసరాలకి డబ్బులు అందడం లేదని పెన్షనర్లు ఆవేదన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొందిన అనంతరం పదవి విరమణ బెనిఫిట్స్ 10 నెలలుగా ఎదురుచూస్తూ అత్యవసరానికి డబ్బులు అందకపోవడంతో పెన్షనర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెన్షనర్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందితే అప్పులు తీర్చుకుందాం,పిల్లల పెండ్లిళ్ళు చేద్దాం,అద్దె ఇంటి అవస్థలు లేకుండా స్వంత ఇల్లు కట్టుకుందాం ..జీవిత చరమాంకంలో ప్రశాంతంగా జీవిద్దాం..! అనుకుంటున్న ఉద్యోగ విరమణ పొందిన అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆలోచిస్తుంటారు. 30 ఏళ్ల పాటు ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తారు. పదవీ విరమణ చేసిన తర్వాత శేష జీవితాన్ని ప్రశాంతముగా గడుపాలని కోరుకుంటారు. ఉద్యోగం చేసినంత కాలం తాను దాచుకున్న జీ.పి.ఎఫ్,టి.జి.ఎల్.ఐ.సి,ఆర్జిత సెలవుల సొమ్ములు అందుతాయని, ప్రభుత్వం నుంచి గ్రాట్యుటీ లభిస్తుందని ఆశిస్తారు.పిల్లల చదువులు, వివాహాలు,సొంతింటి నిర్మాణం,చేసిన అప్పులు తీర్చడం..ఇలా ఎన్నో ప్రణాళికలు వేసుకొని ఉంటారు.అయితే అవసరాలకు అక్కరకు వస్తాయని ఆశిస్తుంటారు. 61 ఏళ్ల పైబడి నడవడానికి ఇబ్బందులు పడే వారు,పక్షవాతం,ఇతర వ్యాధులతో బాధలు పడే వారు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు...




2 లో..

## నిరుద్యోగుల పక్షాన ఉద్యమించింది బిజెపి



2 లో..


### వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్,ప్రభాతవార్త: టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. టీచర్లు, గ్రాడ్యుయేట్ల పక్షాన ఎన్నడైనా పోరాటాలు చేశారా? 317 జీవోకు వ్యతిరేకంగా ఎన్నడైనా కేసీఆర్ సర్కార్ తో కొట్లాడారా? గ్రూప్ 1 సహా నిరుద్యోగల పక్షాన ఎన్నడైనా జైలుకు వెళ్లారా? మరి కాంగ్రెస్ అభ్యర్థులకు ఎందుకు ఓట్లేయాలి? టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం కొట్లాడింది, జైలుకు వెళ్లింది, లాఠీదెబ్బలు తిన్న చరిత్ర బీజేపీదే... అని స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్స్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప పాల్గొన్నారు.

# అద్దె భవనంలో ఆరోగ్య ఉపకేంద్రం..

నూతన భవనం వినియోగంలోకి ఇంకెన్నాళ్లు...

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో వెల్ది ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం గత కొన్ని యేళ్లుగా అద్దె భవనంలో అరకోర వసతులతో ప్రజలకు వైద్య సేవలను కొనసాగిస్తున్నారు. పచ్చునూర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం సొంత భవనం లేక అద్దె భవనంలో ఏళ్లుగా కొనసాగడంతో గత ప్రభుత్వం గ్రామ బస్టాండ్ సమీపంలో ని వాటర్ ప్లాంట్ పక్కనే ఎన్ హెచ్ ఎం నిధులు..



16లో..



16లో..

## హమ్‌లో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి
- ఆర్ అండ్ బీ రోడ్ల పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త: హమ్ (హైబ్రిడ్ అన్యూటి మోడల్) కింద రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట నుంచి మర్రిమడ్ల మార్గం, నర్మాల నుంచి కోళ్ల మద్ది, ముస్తాబాద్ నుంచి రాజక్క పేట, గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట మార్గంలోని బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్, తాళ్లపల్లి నుంచి గూడెం, ఇల్లంతకుంట..

# డబ్బులకై ఎదురుచూపులు




మొదటి పేజీ తరువాయి..

పదవీ విరమణ ప్రయోజనాలు అందని ద్రాక్షలుగా మిగిలాయని రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 616మంది రిటైర్డ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు ,అధికారులకు ప్రభుత్వం ఏడాది దాటినా రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులు చేయడం లేదు.ఒక్కొక్కరికీ సగటున రావాల్సిన మొత్తం రూ.7080 లక్షలు.వారికి రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక పోవడంతో కొందరు పెన్షనర్ల నేతల సహకారం తో హైకోర్టు మెట్లు ఎక్కారు. జిల్లాలో పెన్షనర్లకు సుమారు 450 కోట్ల పైనే డబ్బులు రావాల్సి ఉంది. జగిత్యాల పట్టణానికి చెందిన నలుగురు అధికారులకు,మరో 6 గురు ఉద్యోగులకు పదవీ విరమణ చెంది ఏడాది దాటినా ప్రయోజనాలు మంజూరు కాలేదు. ఆ అధికారులు,ఆ ఉద్యోగులు చివరకు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సహకారంతో రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తే జీ.పి.ఎఫ్.డబ్బు ,,మెడికల్ రీయంబర్స్ మెంట్ , గ్రాట్యుటీ,ప్రతి నెల పెన్షన్ మాత్రమే చేతికి వచ్చిందని ,మిగితా బెనిఫిట్స్ కోసమే ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.. మెట్ పల్లి,కోరుట్ల డివిజన్ ల కు చెందిన 12 మంది రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ తాము తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ , కోరుట్ల ,మెట్ పల్లి పెన్షనర్స్ అధ్యక్షులు పబ్బా శివానందం, వి.ప్రభాకర్ రావు ల సహకారంతో బెనిఫిట్స్ కోసం హైకోర్టులో కేసులు దాఖలు చేశామన్నారు. ..జగిత్యాల డివిజన్ కి చెందిన ఆరుగురు రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ తాము 2024 మార్చి 31 న రిటైర్ అయ్యామని , రిటైర్మెంట్ ప్రయోజనాలు రూ.60 లక్షల వరకు రావాల్సి ఉందని, అందకపోవడంతో పిల్లల వివాహాలకు,ఇంటి నిర్మాణం ,తదితర వైద్య అవసరాలకోసం అప్పుల పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవిత చివరాంకంలో ఉన్న మాకు ఎన్నో కుటుంబా అవసరాలు ఉన్నాయని ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పదవి విరమణ పొందిన బెనిఫిట్స్ అందజేసి అవసరాలు తీర్చాలని పెన్షనర్లు కోరుతున్నారు.

**రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తున్నాం. ప్రజా ప్రతినిధులు స్పందించాలి**

**హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు,తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా.**

పదవీవిరమణ పొందిన వారికి జీ.పి.ఎఫ్., గ్రాట్యుటీ, పెన్షన్, గ్రూపు ఇన్సూరెన్స్, సంపాదించిన సెలవులు,పెన్షన్ కమ్యూటేషన్ ప్రయోజనాలు అందాలి.రిటైర్మెంట్ అయిన అధికారులకు, ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు కనీసంగా రూ.60 లక్షలకు పైగా ,గరిష్టముగా రూ.కోటి రూపాయల వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏటా రూ.40 వేల కోట్ల ప్రయోజనాలు అందాల్సి ఉంది.గతంలోఒక్క నెలలోనే ప్రయోజనాలు చేతికి అందేవి.గత ముఖ్యమంత్రి కేసీఆర్ పదవీ విరమణ వయసును 58 నుంచి 61 కి పెంచడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 2024 మార్చి నుంచే రిటైర్మెంట్స్ మొదలయ్యాయని,,ఆర్థిక భారంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నట్లు ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. ఇటీవల తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సత్వరం చెల్లించాలని ,పదవీ విరమణ వయస్సు పెంచవద్దని కోరుతూ వినతిపత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించారు.



## నిరుద్యోగుల పక్షాన ఉద్యమించింది బిజెపి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలను ఉద్దేశించి బండి సంజయ్ కుమార్ మాట్లాడారు.. ప్రజా సమస్యలపై పోరాడితే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అనేక మంది బీజేపీ కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పలు కేసులు పెట్టి వేధించిందన్నారు. అయినా వెనుకాడకుండా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అన్నారు. ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు బీజేపీ సిద్ధాంతాల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి,నక్సలైట్ల చేతిలో ప్రాణాలు కోల్పోయారన్నారు.లక్ష్యం కోసం పనిచేసే కార్యకర్తలు బీజేపీ సొంతం అని తెలిపారు. నిరుద్యోగుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన చరిత్ర బీజేపీదే అని తెలిపారు .వరంగల్, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో పోరాటాలు చేసినం. నల్లగొండ, సిద్దిపేటలో నిరుద్యోగుల పక్షాన పోరాడితే అనేక మంది కాళ్లు చేతులు విరగ్గొట్టారు. లాఠీ దెబ్బలు తిన్నారన్నారు. గ్రూప్ 1 ఉద్యోగుల పక్షాన కేంద్ర మంత్రిగా ఉంటూ మద్దతు తెలిపి పోరాటం చేసిన, బీఆర్ఎస్ నేతలు ఆనాడు గ్రూప్ 1 నిరుద్యోగుల మధ్యకు చేరి విధ్వంసం సృష్టించాలని చూశారన్నారు. గ్రూప్ 1 అభ్యర్థుల భవిష్యత్ ను నాశనం చేయాలని చూశారన్నారు. అందుకే ఆనాడు వాళ్ల కుట్రను తిప్పికొట్టిన. మరి ఏనాడైనా కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ నేతలు తమ స్వార్థం కోసం తప్ప నిరుద్యోగుల పక్షాన ఉద్యమాలు చేసిన చరిత్ర లేదన్నారు.కాంగ్రెస్ నేతలు ప్రతి పనికి సంబంధించి బిల్లులో 14 నుండి 18 శాతం కమీషన్ అడుగుతున్నారన్నారు. కమీషన్ ఇవ్వకుండా బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను వేధింపులకు గురిచేస్తున్నారని చెప్పారు.టీచర్ల కోసం నిరంతరం కొట్లాడింది బిజెపి అన్నారు. ప్రతినెలా సక్రమంగా టీచర్లకు జీతాలు చెల్లించాలని బీజేపీ పోరాడిన ఫలితంగా నేడు అందరికీ జీతాలు వస్తున్నాయన్నారు.317 జీవో కోసం కొట్లాడింది బీజేపీ,నేను 317 జీవోను సవరించాలని కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో దీక్ష చేస్తుంటే నా ఆఫీస్ గేట్లను గ్యాస్ కట్టర్లతో పోలీసులు కత్తిరించి కార్యకర్తలపై లాఠీచార్జ్ చేశారన్నారు. నా ఆఫీస్ ను జేసీబీతో కూల్చాలని నాటి సీపీకి కేసీఆర్ వార్నింగ్ ఇచ్చారన్నారు. ఒక్క తపస్ తప్ప టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వ మెడలు వంచిన చరిత్ర బీజేపీదే అని తెలిపారు .ఇప్పుడు కాంగ్రెస్ పక్షాన టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులెన్నడైనా ఒక్క పోరాటమైనా చేశారా? కుల గణన పేరుతో బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ, ముస్లింలను బీసీల్లో కలుపుతుంటే పోరాడుతున్నది కూడా బీజేపీ అని తెలిపారు.ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించి బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నాని స్పష్టం చేశారు.

# పేద ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే

**-మా నేతాజీ హాస్పిటల్ లక్ష్యం..**

**డాక్టర్ హేమంత్ కాకర్ల**

**-విజయవంతమైన ఉచిత**

**మెగా వైద్య శిబిరం**

*బూర్గంపహాడ్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:*

భద్రాచలం నేతాజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మొరంపల్లి బంజర గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ సుజాత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎముకలు వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కాకర్ల మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం ప్రజలకోసం కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆర్థోపెడిక్ లాప్రోస్కోపిక్ సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. తమ




వైద్యశాల నందు లాప్రోస్కోపీ వైద్య సేవలు తక్కువ కోత , తక్కువ ఖర్చు , త్వరగా కోలుకునే లాగా అత్యాధునిక వైద్య చికిత్సలతో పాటు ఆర్థోపెడిక్ వైద్య సేవలు ఎముకలు విరిగిన వారికి ఆపరేషన్స్, అలాగే మోకాళ్ళ కీళ్ల మార్పిడి ఆపరేషన్స్ , కీళ్లవాతానికి సంబంధించిన సమస్యలకు, యాక్సిడెంట్ కేసులకు, అన్ని ఎమర్జెన్సీ కేసులకు 24 గంటలు వైద్యం అందిస్తామని తెలిపారు. తాము అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు లీలీ ఆర్థో డాక్టర్ హేమంత్. కాకర్ల, శిబిరానికి వచ్చిన 200 మంది ప్రజలకు అవసరమైన వారికి గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్ష, షుగర్ పరీక్ష ఉచితంగా నిర్వహించే ఉచితంగా మందులు అందజేశారు. తాము ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి, విజయవంతం చేసినందుకు ప్రజలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు జక్కిరెడ్డి. శ్రీనివాస రెడ్డిడాక్టర్ నరసింహారెడ్డి బంజర ప్రముఖులు సారెడ్డి దామోదర్ రెడ్డి, బీజ్జం వెంకటరామిరెడ్డి, సోము ఆదిరెడ్డి, చేతుల పెద్ద రత్నం, అలవాల సీతారామరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, మూల లక్ష్మిరెడ్డి, చేయూత ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల రూ.6వేల పింఛన్ వెంటనే అమలు చేయాలి

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలో ఒకటైన వృద్ధులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం దాటినా కూడా వీటిపై స్పందించకపోవడం దారుణమని భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అన్నం సత్తిబాబు పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కొత్త పింఛన్లు, రాక పాత పింఛన్లతోనే దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, హెచ్ఐవి, గీత కార్మికులు అనేకమంది ఆసరా పింఛన్ లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొత్త పింఛన్లు ఎప్పుడు పెంచుతారా అని ఎదురుచూస్తున్నారని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్ల కోసం సైట్ ఓపెన్ చేసి కొత్తవారికి పాత లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు పెంచే విధంగా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రమేష్, మదెల లక్ష్మయ్య, బద్దా శీను, కృష్ణ చైతన్య, ఆనంద్, దుర్గాప్రసాద్, కృష్ణకుమారి,రాజేష్, పాల్గొన్నారు.

# గిరిదర్బార్‌కు అధికారులు

**సకాలంలో హాజరు కావాలి-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

తేదీ 17 ఫిబ్రవరి 25 సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## సిటిఈ సెట్ విజయవంతం

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఆదివారం నిర్వహించిన గిరిజన గురుకులాల సిటిఈ ఎంట్రన్స్ పరీక్ష విజయవంతంగా ముగిసింది. ఉభయ ఖమ్మం జిల్లా పరిధిలోని విద్యార్థిని,విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 395 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 375 మంది పరీక్షలు రాశారని, 20 మంది గైర్హాజరయ్యారని సిటిఈ ఎంట్రన్స్ పరీక్ష చీఫ్ సూపరిటెండెంట్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. పుణ్యవతి తెలిపారు. మొత్తం 14 మంది పరీక్షల ఇన్విజిలేటర్లు తమ విధులు నిర్వహించారు. గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి, రీజనల్ అబ్జర్వర్ కే.నాగార్జున రావు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సెంటర్ అబ్జర్వర్ గా బి. కృష్ణ వ్యవహరించారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

# మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*గుండాల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*





జన్మనిచ్చిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేద ప్రజలకు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమని ప్రభుత్వ విప్ ,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిర్వాహకులను అభినందించారు. ఆదివారం మండలంలోని గంగాపురం గ్రామంలో మదాడి కుటుంబం ,శంకర్ నేత్రాలయ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు కంటి సమస్యలను పరిష్కరించేందుకు మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడానికి నిర్వాహకులు ముందుకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా కంటి అద్దాలను , మందులను రోగులకు అందజేశారు. ఈ మెగా కంటి వైద్య శిబిరం ఈనెల 23 వరకు నిర్వహించడం జరుగుతుందని ,ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం నిర్వాహకులు మాదాడి వంశి రెడ్డి, భరత్ రెడ్డి, అరుణ్ రెడ్డి, టాస్క్ సీఈవో సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం గౌడ్ ,మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, నాయకులు దార సైదులు, ఇమ్మడి దశరథ, పొన్నగాని నారాయణ, కాళి ఆంజనేయులు,నాగరాజు, ఎల్లయ్య,కుమార్ తదితరులు పాల్గొన్నారు

# యువత క్రీడల్లో రాణించాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



*బీబీనగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని నెమరగొముల సమీపంలో గల మీది తండాలో పరిధిలోని శ్రీ కంచల మైసమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా క్రికెట్ క్రీడ పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ క్రషర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి.ఆలయ కమిటీ చైర్మన్ దిరావత్ వెంకటేష్ నాయక్, వైస్ చైర్మన్ రమావత్ కిషన్ నాయక్, నాయకులు కురుమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థలకు స్థానిక సెలవు

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

దురాజ్ పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర నేపథ్యంలో జిల్లాలోని ప్ర భుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలకు సోమవారం లోకల్ హాలీడే గా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*రామన్నపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

200910 సంవత్సరానికి సంబంధించిన విజ్ఞాన వర్ధిని హై స్కూల్ లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులసమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక బిలీళి గార్డెన్ రామన్నపేటలో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ గురువులతో కలుసుకొని వారి యొక్క అనుభూతిని అనుభవాలను వారి గురువులతో పంచుకొని సంతోషంగా జరుపుకున్నారు...ఈ కార్యక్రమం లో గురువులు గోటురి సురేష్ ,బేథోజు సత్తయ్య ,ముబోషీర్,స్వామి,రామ చెంద్రం, కృష్ణ మరియు విద్యార్థులు వైద్యం సాయి,ఎర్ర రాజు,శనకొండ మల్లికర్జున్,కైరంకొండ సాయి, అక్కినేపల్లి పూర్ణచెందర్,శ్రీధర్,రాజు,మహేష్, ప్రకాష్,బెల్లి మృత్యుంజయ,అజయ్,ప్రవీణ్,బుర్రి సతీష్,బాండ సోనీ,రేవతి,బైరు గీత,హేమలత మిగితా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు

## జాతర విజయవంతానికి అధికారులు కృషి చేయాలి

## అదనపు కలెక్టర్ రాంబాబు

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*



పెద్దగట్టు జాతరకి వచ్చే భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాల్టీ పరిధిలోని దురాజ్ పల్లిలో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరావు తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రములో రెండవ అతి పెద్ద జాతర పెద్దగట్టు జాతర అని, ఎక్కువ మొత్తంలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అందరు సమన్వయం చేసుకుంటూ భక్తులకి దైవ దర్శనం అందేలా చూసి జాతర విజయవంతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు.భక్తులకి త్రాగునీరు నిరంతరం సరఫరా చేయాలని, భక్తులకి ఇబ్బంది పడకుండా దుమ్ము లేవకుండా ట్యాంకర్ లతో నీరు చల్లాలని,పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని సూచించారు.ఆదివారం రాత్రి 9:00 గంటల తర్వాత కేసారం నుండి దేవరపెట్టేను పెద్దగట్టు పైకి తీసుకొచ్చి గుడి చుట్టూ గంపల ప్రదర్శన చేయటంతో జాతర ప్రారంభం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా భక్తులు తప్పిపోతే కంట్రోల్ రూమ్ వద్ద కి వచ్చి తెలియజేస్తే మైక్ ద్వారా ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.జాతరలో చిన్న పిల్లలతో పని చేపించటం చట్టరీత్యా నేరం అని ఎవరైనా దుకాణాలలో చిన్న పిల్లలతో పని చేపిస్తే చర్యలు తీసుకోవటం జరుగుతుందని అలాంటి వారిని గుర్తించాలని కార్మిక శాఖ అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ వేణు మాధవ్,తహసీల్దార్ లు శ్యామ్ సుందర్ రెడ్డి,కృష్ణయ్య, ఆంజనేయులు, అమీన్ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 317 జీవో ద్వారా టీచర్‌లకు అనేక బాధలు

**-అదే దోవలో వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**-ఈ ఇరుపార్టీలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను నించోపెట్టి గెలిపించుకునే దమ్ము లేదు**

**-ఈ సారి పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీకు అవకాశం ఇవ్వండి**

**-బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ యాదగిరిగుట్టలో ఆదివారం పాత్రికేయుల సమావేశాన్ని పట్టణంలోని సన్నిధి హోటల్లో ఏర్పాటు చేశారు. ఈ తరుణంలో రాష్ట్ర మాజీ, తాజా ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. సమావేశంలో బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్. మెదక్ సంబంధించిన పట్టభద్రుల మరియు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున వరంగల్ నల్లగొండ ఖమ్మం జిల్లాలకు సంబంధించిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల జరగబోతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేసిన పట్టభద్రుల మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రులను టీచర్లను సభాముఖంగా కోరారు.టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 317 తెచ్చి టీచర్లను ఎంతగానో వేధించారని ఎంతో మంది టీచర్లు చివరికి ఆత్మహత్య చేసుకున్నారు ఆనాటి ప్రభుత్వం మీద కత్తులు నూరి గత ప్రభుత్వాలను గద్దెనిచ్చేంత వరకు పోరాటం చేసిన టీచర్లకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి న్యాయం జరగకపోవడంతో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలలో పోటీ చేసే దమ్ము లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటినప్పటికీ 317 జీవోలో జరిగిన అక్రమాలను సరి చేసి టీచర్ల సమస్యలను తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న టీచర్ల డీఏలను పెండింగ్ లేకుండా చెల్లిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోలేదు అన్నారు. రిటైర్డ్ అవుతున్న ఉద్యోగులకు వాళ్లకు రావాల్సిన బెనిఫిట్స్ ఇచ్చే స్థాయిలో లేదు ఈ ప్రభుత్వం అన్నారు రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ పొందాలంటే ఫైరోవిల్ చేసుకుని లంచాలు ఇస్తే తప్ప బెనిఫిట్స్ రావట్లేదు అన్నారు. కేవలం టీచర్లు విషయంలోనే కాకుండా సమస్యల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల దృష్టిలో ఒక సంవత్సరంలోనే ఛీ కొట్టించుకున్నారు అన్నారు గత ప్రభుత్వం ప్రభుత్వాన్ని ప్రజలు అర్థం చేసుకోవడానికి తొమ్మిది సంవత్సరాలు పడితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒకే సంవత్సరంలో ప్రజలు అర్థం చేసుకున్నారు అన్నారు ఇప్పటినుంచి ఎప్పుడూ ఎన్నికలు జరిగినా ఈ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు అన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టి దమ్ము లేదు అన్నారు కావున టీచర్లలో కేవలం ఇండిపెండెంట్ అభ్యర్థులు మాత్రమే పోటీ



చేస్తున్నారని కేవలం భారతీయ జనతా పార్టీ నుండి మాత్రమే ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసి పోటీ చేస్తున్నామన్నారు. కావున పట్టబద్రులు భారతీయ జనతా పార్టీని తప్పకుండా గెలిపించుకుంటారని అన్నారు మూడింటికి మూడు సీట్లు భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే కాలం భవిష్యత్తు అంతా కూడా భారతీయ జనతా పార్టీ ఇదే అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఈటల రాజేందర్ . జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ .మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్. ఎమ్మెల్సీ ప్రబారి జగన్మోహన్ రెడ్డి . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ . వట్టిపల్లి శ్రీనివాస్ . పడాల శ్రీనివాస్ . స్టేట్ సెల్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ . జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ . జిల్లా కార్యదర్శి కదురి అచ్చయ్య . పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ . మండల అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి . వివిధ మండలాధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త

## సాయి జీనియస్ హైస్కూల్లో వీడ్కోలు హంగామ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణం లోని సాయి జీనియస్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల కొరకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ మార్చి 21 నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నందున 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జీవితంలోని సవాళ్ళను, సరైన పనితీరు ద్వారా ఎదుర్కోవాలని, కాలాన్ని వృధా చేయకుండా పనిచేసి ఉన్నత లక్ష్యాలు అందుకోవాలని, ఏ రంగంలోనైనా మార్పులు అని వార్యమని, మార్పులకు అనుగుణంగా తమను తాము మలుచుకొని విజయం దిశగా ముందుకు సాగాలని అన్నారు . నర్సరీ నుండి పదవ



తరగతి వరకు దాదాపు 12 సంవత్సరాలు ఈ పాఠశాల విద్యతోపాటు, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు అందించిందని, అవి మా బావి జీవితంలో తీపి గుర్తులుగా నిలిచిపోతాయని పలువురు పదవ తరగతి విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్ మధు మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని, విషయ పరిజ్ఞానంతో కూడిన చదువు విద్యార్థులకు అవసరమని, పునఃశ్చరణ వలన విషయం చాలా బాగా గుర్తుంటుందని అనవసర భయాలను వీడి ధైర్యంగా మరియు ఇష్టంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ మేరకు ఉపాధ్యాయుల సందేశాత్మక ఉపన్యాసాలు, విద్యార్థుల సాంస్క ృతిక కార్యక్రమాలు అందరిని ఆలరించాయి . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి చౌకి సుధ, ఉపాధ్యాయులు, 9 మరియు 10 తరగతుల విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా ఉండే నాయకుడు రాహుల్ గాంధీ

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త



ఎంపీ బండి సంజయ్ కుల రాజకీయా లు మానుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ సూచించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై బండి సంజయ్ మాట్లాడానికి ఎలాంటి అర్హత లేదని రాహుల్ గాంధీ నిజమైన హిందుత్వవాదిని కులమతాలకు అతీతంగా ఉంటారని తెలిపారు కులాల మతాలపై చిచ్చు పెంచిపెట్టే ఆలోచన మానుకోవాలని బండి సంజయ్ ను శ్రీనివాస్ డిమాండ్ చేశారు బీసీ సంఘాల డిమాండుకు తాము మద్దతు ఇస్తున్నామని, తామంతా భారత మాత బిడ్డలుగా భావిస్తామని, కాంగ్రెస్. సామాజికవర్గాన్ని బీసీలలో చేర్చారని గుర్తుచేశారు. రాష్ట్రంలో బిజెపి పై వ్యతిరేకత ఉందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ఖిలో తెలంగాణకు ప్రాధాన్యతే లేదాన్నారు. కేంద్రం నుండి రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చి రాష్ట్ర ఎంపీల స్వచ్ఛతను చాటుకోవాలని తెలిపారు రాష్ట్రానికి ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కి సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఇల్లందుల రాజు పొట్ట ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా మల్లిఖార్జున స్వామి కల్యాణం

మెట్ పల్లి, ప్రభాతవార్త:

మండలం లోని ఆత్మకూర్ గ్రామంలో శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం లో ఆదివారం మల్లిఖార్జున స్వామి కల్యాణం, బోనాల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా.. ఆత్మకూర్, ఆత్మనగర్ గ్రామాలకు చెందిన యాదవ సంఘ సభ్యులు గ్రామంలో ఒగ్గు డోలు కళాకారులు, శివసత్తుల నృత్యాలతో బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా ఆలయం వద్దకు వెళ్లి..ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి,మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు లక్కం రాజు,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లక్కం మహిపాల్, ఉపాధ్యక్షుడు చెన్నవేని బాలరాజు, క్యాషియర్ లక్కం మహిపాల్, విడిసి అధ్యక్షుడు బండ శ్రీనివాస్, ఆలయ పూజారులు మొండి మురళి,సభ్యులు భైర నర్సయ్య, గుండెల అంజయ్య, బండి శ్రీను, దేశవేని మల్లేష్,బండ బాలరాజు,దేశవేని సత్యనారాయణ, మొండి భూమేష్, కాశాడి గంగమల్లయ్య,బండ గణేష్, యాదవ, కురుమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## రైతు కుటుంబాలలో వెలుగు నింపిన కేసీఆర్

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**మాజీ సీఎం కేసీఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు కుటుంబాలలో వెలుగు నింపిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కేసీఆర్ కే దక్కుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని రాజేశ్వరరావు పేట గ్రామ శివారులో గల వరద కాలువ పంప్ హౌస్ వద్ద నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని, రైతుల ఆత్మహత్యలకు కేంద్ర బిందువు ఉన్న తెలంగాణను రైతుల ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారని కొనియాడారు. రాష్ట్ర తలసరి ఆదాయాన్ని దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిపిన ఘనత కేసిఆర్ దే నని,రైతు బంధు పథకం కెసిఆర్ ప్రవేశపెట్టారని,తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,బిఆర్ ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, గడ్డం రాజారెడ్డి,దుద్దుల తిరుపతి,ఇట్టేడి భూమరెడ్డి, గోపు మురళి,పడిగెల రవి, నియోజవర్గ బీఆర్ఎస్ నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జ వి ు ్మ క ు ం ట మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శి ంచారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఆ భగవంతుడు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మాజీ డైరెక్టర్ దొంత రమేష్, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, తిరుపతి, శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

**మున్సిపల్ ప్రత్యేక అధికారి,**

**అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి,**

కోరుట్ల, ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి గారి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో చికెన్, మటన్ షాపులు, పలు కిరాణా షాపులు బేకారి, స్వీట్, పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాల్లో వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 15,500/ రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలన్నారు. దుకాణదారులందరు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను దుకాణాల వద్దనే తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనా లకు స్వయంగా అందించాలని, లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం 2019 చటం ప్రకారం జరిమానా విధించబడుతుందని సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మున్సిపల్ సిబ్బంది జగదీష్, జవాన్లు చిట్టాల గంగరాజాం, చిట్టాల రమేష్,లంక రాజేష్ చిట్టాల రాజకుమార్ పాల్గొన్నారు.

## ధర్మశాల నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలంటూ ఎంపీకి వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలోని శ్రీ మహాదేవస్వామి ఆలయంలో నిర్మిస్తున్న ధర్మశాల నిధుల కొరకు నిజామాబాద్ లోక్ సభ సభ్యులు ధర్మపురి అరవింద్ ఆలయ చైర్మన్ నరేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిర్మించే ధర్మశాల నిర్మాణం కొరకు ఎంపీ నిధులనుండి నిధులు కేటాయించాలని ఎంపీ అరవింద్ కోరామని నిధుల కేటాయింపు సానుకూలంగా స్పందించారన్నారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరి ని కలిసిన కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు కసుభోజుల వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని బల్మూరి వెంకట్ స్వగ్రామంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వ్యక్తిగత సన్నిహితుడు నిరంజన్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆయనతో కలిసి హాజరయ్యారు.

# గతుకుల రోడ్లతో భక్తుల ఇక్కట్లు..

**జాతర ప్రారంభమవుతుందని తెలిసిన పట్టించుకునే అధికారులు..**

**నిద్రవస్తాలో ఆర్ అండ్ బి అధికారులు..**

*ప్రభాత వార్త బీర్పూర్.*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జాతర అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులపాటు జరుగుతుంది. నరసింహ స్వామి జాతరకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి చుట్టుప్రక్కల జిల్లాల నుండి ప్రజలు తండోపతుండగా తరలివస్తారు జగిత్యాల జిల్లా నుంచి వచ్చే రోడ్డు మార్గం పూర్తిగా గతుకులాగా మారిపోయి వచ్చి పోయే వాహనాదారులకు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలుపుతున్నారు. జాతర ప్రారంభమవుతుందని తెలిసినప్పటికీ రోడ్డు మరమ్మత్తుల గురుంచి పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరించడం వలన వాహనదారులు చాలా ఇబ్బందులూ ఎదుర్కొనటట్టు తెలిపారు. జాతర ప్రారంభం కావడానికి గత కొన్ని రోజుల నుండి ఆర్ అండ్ బి అధికారులకు రోడ్డు మరమ్మత్తుల గురించి ఎంతోమంది విన్నమిచ్చిన రోడ్డు మరమ్మతులు చేద్దామని ఆలోచన ఏమాత్రం చేయలేదని ప్రజలు పేర్కొంటున్నారు. అంగరంగ వైభవంగా జరిగే జాతరకు దాదాపు 80 వేల వరకు ప్రజలు వచ్చే అవకాశం ఉంది వారంతా ఇదే రోడ్డుపై ప్రయాణించడం వలన అనుకొని ప్రమాదం జరుగుతే బాధ్యులు ఎవరని బీర్పూర్ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గుట్ట దిగే ప్రాంతంలో ఘాట్ రోడ్డు నిర్మాణం చేసి ఎన్నో రోజులు అవుతుంది అనీ కనీసం జాతర సమయంలోనైనా వాటి మరమ్మత్తులు చేయకపోవడంతో అధికారులు అంతర్యం ఏమిటని ఆర్ అండ్ బి అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీర్పూర్ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి గ్రామాల ప్రజలు తండోపతండలుగా తరలివస్తు ఈ రోడ్డు పరిస్థితి విచారిస్తూ అవస్థలు పడుతూ అయినా నరసింహస్వామి దర్శనం కోసం విచ్చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు మేలుకొని రోడ్డుకు కనీసం తాత్కాలిక మరమ్మత్తులు చేపించేందుకు రోడ్డుకు పైన గుంతల పైన మట్టి మట్టి పోపించిన బాగుంటుందని నరసింహ స్వామి దర్శనానికి వచ్చే భక్తులు తెలుపుతున్నారు. జాతర ఉన్న లేకపోయినా నిత్యం వాహనాల రద్దీ ఉండే ఈ రోడ్డు ప్రాంతం డ్యామేజ్ ఐ గతుకులుగా మారడం వలన నిత్యం రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డు పైన దృష్టి దాల్చి పూర్తి మరమ్మత్తులు చేపించాలని బీర్పూరు మండల ప్రజలు తెలుపుతున్నారు.



## బీర్పూర్ లక్ష్మినరసింహస్వామి జాతరకు తండోపతండాలుగా తరలివచ్చిన భక్తులు..

*ప్రభాతవార్త బీర్పూర్.*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం నిన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జాతరకు బీర్పూర్ మండల చుటు ప్రక్కల గ్రామ ప్రజలు జగిత్యాల జిల్లా ఇతర జిల్లాల ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జాతరకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు స్వామి వారిని భక్తి శ్రద్ధలతో పూజించి దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృశ్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో శ్రీనివాస్ మరియు ఆలయ అధికారులు రఘు వెంకటేష్ లు ఏర్పాట్లను చేశారు. జాతర కార్యక్రమానికి దాదాపుగా ఈ ఒక్క రోజులోనే 20 నుండీ 30 వేల వరకు భక్తులు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నట్టు తెలుపుతున్నారు. జాతర కు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌక్యరాన్ని కలవకుండా జగిత్యాల జిల్లా సిఐ కృష్ణారెడ్డి, బీర్పూర్ మండల ఎస్సై కుమారస్వామి, సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి, రాయికల్ ఎస్సై సుధీర్ రావు ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తుల భద్రత రీత్యా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పుట్టినరోజు భాగంగా గుట్టపైన వేద సరస్సు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు వేధ సదస్సు అనగా చతుర్వేదాలను స్వామికి విన్నపం చేసి వేద పురుషులను మనం సత్కరించుకుంటాం. వేదం చదివిన వాళ్లే మనకు ఈ కాలంలో దొరకడం చాలా కష్టమని, దొరికినటువంటి వాళ్లను వేదాలను రక్షించుకుంటూ వేద పురుషులను కాపాడుకుంటే మన సంప్రదాయాలను ధర్మాలను పడుకోవడం మన ప్రప్రతమైన కార్యక్రమం మనకుండే జ్ఞాన సంపద వేదాల నుండి వచ్చింది అని అదే వేదాన్ని మన రక్షించుకోవడం చాలా గొప్ప నైనా కార్యం అందుకోసమని వేదా పురుషులను సత్కరించుకోవడం వేద శాద్దస్సు యొక్క కార్యక్రమం అని ఆచార్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు వోద్దిపర్తి సంతోష్ ఆచార్యులు, చిన్న సంతోషాచార్యులు మధు కుమార్ ఆచార్యులు, సంజయ్ ఆచార్యులు, ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈరోజు జాతర కార్యక్రమంలో భాగంగా రేపటి రోజున ఉదయం దోపుకథ నిర్వహించడంతోపాటు మధ్యాహ్నం మహా పూర్ణాహుతి సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం ఉంటుందని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనగలరని తెలియజేశారు.



# కుల గణన సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

*జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వివిధ కారణాలవల్ల పాల్గొనని వారికోసం తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ .సత్య ప్రసాద్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు(12 రోజుల పాటు) ఈ సర్వే కొనసాగనుందని తెలిపారు. ఈ సర్వేలో మూడు విధాలుగా వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉండడం, వివిధ కారణాలవల్ల వివరాలు ఇవ్వని వాళ్ల మాత్రమే ఈ సర్వేను వినియోగించుకోవాలని తెలిపారు. 1.సర్వే కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ 04021111111 ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పని చేయనుందని తెలిపారు . ఇప్పటి వరకు సర్వేలో నమోదు కాని కుటుంబం తరఫున కుటుంబ పెద్ద లేదా కుటుంబంలోని ఒకరు మాత్రమే కాల్ సెంటర్‌కు కాల్ చేసి వారి వివరాలు ఇవ్వాలని కోరారు . ఆధార్ నంబర్, మొబైల్ నెంబర్, అడ్రస్‌తో పాటుగా పోస్టల్ పిన్ కోడ్ నెంబర్ ను తెలియజేయాలని సూచించారు. ఆ వివరాల ద్వారా డేటా బేస్ తో సరిచూసుకొని సదరు కుటుంబం సర్వేలో పాల్గొనలేదని నిర్ధారించుకొని కాల్ సెంటర్ సిబ్బంది స్థానిక ఎన్యూమరేటర్లకు సమాచారం ఇస్తారు. ఎన్యుమరేటర్లు కాల్ సెంటర్ వివరాల ద్వారా ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి సర్వే వివరాలు నమోదు చేస్తారని తెలిపారు .2.ఇంతకుముందు సర్వేలో పాల్గొనని వారు నేరుగా ప్రజా పాలన సేవ కేంద్రాల్లోనూ సంప్రదించవచ్చని, పట్టణ ప్రాంతాల్లో అయితే మున్సిపల్ కార్యాలయాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఎంపీడీవో కార్యాలయాలలో ఈ ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారని



తెలిపారు . అక్కడి సిబ్బంది వివరాలను సేకరించి సర్వేలో నమోదు చేస్తారని తెలిపారు 3.ఆన్లైన్లో నుండి సర్వే ఫారం డౌన్లోడ్ చేసుకుని వివరాలు నింపి ఆ ఫారాన్ని నేరుగా ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఇవ్వవచ్చని తెలిపారు. https://seeepcsurvey.cgg.gov.in లాగిన్ ద్వారా సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు .పై మూడు పద్ధతుల ద్వారా ఇదివరకు వివిధ కారణాలవల్ల సర్వేలో నమోదు కాని వారు రీ సర్వేలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

# జగిత్యాల వార్త

## నాగునూర్ లచ్చక్కపేట లో ఉచిత వైద్య శిబిరం

*సారంగాపూర్ ప్రభాత వార్త :*

మండలం లో ని నాగునుర్ లచ్చక్కపేట గ్రామంలో ఆదివారం అర్జున్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు . ఈ



శిబిరంలో డాక్టర్ గుండేటి అర్జున్, డాక్టర్ వంగ సృజన పాల్గొని వివిధ రకాల వ్యాధులకు చికిత్స అందించి మందులు పంపిణీ ఉచితంగా అంద జేశారు ఈ కార్యక్రమంలో బిజెవైయం మండల అధ్యక్షులు దీటి వెంకటేష్ పటేల్, మాజీ సర్పంచ్ రమణ రావు, మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు, ఉప సర్పంచ్ తిరుపతి, భూమరెడ్డి, ఇరు గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మిగణేశ మందిరంలో సంకష్ట హర చతుర్ధి వేడుకలు

*జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త*

జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్ లోని శ్రీ లక్ష్మీ గణేశ మందిరంలో



సంకష్టహర చతుర్థి వేడుకలలో ఘనంగా జరిగాయి వేడుకలో భాగంగా ఉదయం గణపతి హోమం జరిగింది. సంకష్ట ఉపవాస దీక్షలో పాల్గొన్న భక్తులు సంకల్పం, ప్రత్యేక పూజలు జరిపి, పూజలో పాల్గొన్నారు. ఈ నాటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు జనమంచి శంకరయ్య శర్మ, దేవాలయ కన్వీనర్ కోటగిరి శ్రవణ్ కుమార్, సేవా సంఘం కన్వీనర్ జిల్లా ప్రభాకర్, సేవా సంఘం కోకన్వీనర్ యాదగిరి మారుతి రావు, మరియు భక్తులు మాతలు పాల్గొన్నారు.

## రవి మృతి తీరనిలోటు...

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..*

జగిత్యాల పట్టణానికి చెందిన సాయి డిజిటల్ క్రీయేటర్, చిత్రకారుడు మచ్చ రవి మృతి కళారంగానికి తీరనిలోటు అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. సృజనాత్మక చిత్రకారుడు ఎందరినో డిజిటల్, యూట్యూబ్ రంగములో ఎందరినో తీర్చిదిద్దిన మంచి మనిషి అని పేర్కొన్నారు. రవి మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, చిత్ర దర్శకులు రాజ్ నరేంద్ర, రచయిత అల్లే మధు, మహిపాల్, మల్లికుతేజ, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, అక్కినపెల్లి సతీష్, ఎలుగందుల రవి, ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమానులు. సంతాపం ప్రకటించారు.

## రవి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ లో సాయి డిజిటల్ అధినేత మచ్చ రవి గుండెపోటుతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ట్రేడ్ లైసెన్సులకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ చిరంజీవి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

ట్రేడ్ లైసెన్సులకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చిరంజీవి పేర్కొన్నారు మీరు పురపాలక సంఘం జగిత్యాలకు చెల్లించవలసిన ట్రేడ్ లైసెన్స్ సంబంధించిన ఫీజులు కేవలం మీ సేవ ద్వారానే దరఖాస్తు సమర్పించి కేవలం మీ సేవ/ఆన్లైన్ ద్వారానే రుసుము చెల్లించి దరఖాస్తులు మున్సిపల్ ఆఫీస్ నందు సమర్పించవలెను. కానీ కొందరు వ్యక్తులు ఫోన్ నెం.6300805117 మరియు ఇతర ఫోన్ నెంబర్స్ ద్వార మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పేరు తో సంబంధిత దుకాణము పేరు మరియు యజమాని పేరు తెలియజేస్తు దుకాణ యజమానులకు నేరుగా ఫోన్ చేసి ఫోన్ పే, జి పే ఆన్లైన్ ద్వారా డబ్బులు చెల్లించుటకు కోరుచున్నారు. కావున పట్టణ ప్రజలు ఇట్టి విషయములో జాగ్రత్త వహించి ట్రేడ్ లైసెన్స్ సంబంధించి నటువంటి ఫీజు కేవలం మీసేవ/ ఆన్లైన్ ద్వారా చెల్లించాలని పేర్కొన్నారు

## పోచమ్మ తల్లికి చలి బోనాలు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల పట్టణంలో ని అచ్చు బండ పోచమ్మ, గాజులపోచమ్మ ఆలయంలో భక్తులు బోనాలు సమర్పించారు ఆ పోచమ్మ తల్లికి చలి బోనాలు సమర్పించారు ప్రజలందరినీ చల్లగా చూసే అమ్మ పోచమ్మ తల్లి తెలంగాణ రాష్ట్రంలో పట్టణాలలో పల్లెలలో గ్రామ దేవతగా కొలుస్తారు ఈ పోచమ్మ తల్లిని వివిధ రకాలుగా కొలుస్తుంటారు పోషమ్మ, నల్ల పోషమ్మ, పోసేమ్మ అని పిలుస్తుంటారు చిన్న పిల్లలకు కానీ పెద్దలకు తట్టు పోయడం అంటే శరీరంలో చిన్న చిన్న పొక్కులు ఏర్పడుతాయి పోచమ్మ తల్లి అనుగ్రహం లేకపోతే పిల్లలకు చిన్న అమ్మవారు, పెద్ద అమ్మవారు తట్టు వచ్చింది ఖ్ని భావిస్తూ వుంటారు ఏ సమయంలో పిల్లలు చలి జ్వరాలు తో బాధపడుతుంటారు పోచమ్మ తల్లికి నైవేద్యంను పెట్టి అమ్మ అనుగ్రహముగా యాప కొమ్మలు తెచ్చి పిల్లల శరీరానికి రాస్తారు గదులలో అంతటా వేప మండలు పరిచి అమ్మను కొలుస్తారు జ్వరాన్ని , ఆరోగ్యాన్ని అందరినీ చల్లగా చూసే తల్లి అందరూ తమ ఇంటి దేవత గా,గ్రామ దేవతగా పూజించుకుంటారు ప్రతి సంవత్సరం ఆషాడ, శ్రావణ మాసాలలో నే కాకుండా చలి కాలంలో ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు

## మున్నూరు కాపు వర్తక సంఘము డైరీ ఆవిష్కరణ

*జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల జిల్లా మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన డైరీని కమిటీ సభ్యులు మరియు డైరికి సహకరించన వారితో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఇటీవల ఎన్నికైన నలువాల తిరుపతి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి జంగిలి రవికుమార్ మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, బండారి రాజ్ కుమార్, వంగల రమేష్,బిజెపి పట్టణ అద్యక్షులు,కొక్కు గంగాధర్ నలవాల తిరుపతి బైరం హరికిరణ్, పాము సత్యం ములాసపు రాజన్న,ఎర్రం చందు, సిరిపురం రాజేశం భారతపు లింగారెడ్డి, ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ అత్తినేని రవి కోశాధికారి తూము గంగాధర్ సహాయ కార్యదర్శిలు సమిండ్ల చిరంజీవి,బూసి రమేష్, డైరెక్టర్స్ న్యాలం రవీందర్, కొక్కు రవి మరియు తిరుపురం సాయి, తిరుపురం రాంచందర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## లారీ ఢీ ఒకరు మృతి. మరొకరికి తీవ్ర గాయాలు.

*మంగపేట ఫిబ్రవరి16, ప్రభాత వార్త.*

ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని మండలంలోని కొత్త మల్లూరు గ్రామానికి చెందిన మాటూరి హన్మంతరావు(52) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం దుగినేపల్లిచేగర్శల గ్రామాల మధ్య చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్త మల్లూరుకు చెందిన హన్మంతరావు తన చిన్న కొడుకు శరత్ తో ఉంటూ కూలి పనులు చేసుకుని జీవిస్తున్నాడు. వాహనాన్ని తప్పించబోయి లారీని ఢీ కొట్టింది. అదుపు తప్పిన బైక్ కింద పడటంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి ఆదివారం ఆయన తోడల్లుడుతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గీసురెల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో దుగినేపల్లి చేగర్శల మధ్య మణుగూరు నుండి మంగపేట వైపు వస్తున్న లారీ ఢీ కొట్టింది. దాంతో హన్మంతరావు అక్కడికక్కడే మృతి చెందగా తోడల్లుడు మునిగెల నాగేశ్వరరావుకు తీవ్రగాయాలు అయ్యాయి. ఆయన్ని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించినట్లు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవపంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు. హన్మంతరావుకు శంకరమ్మ, వరలక్ష్మీ అనే ఇద్దరు భార్యలు, జగదీశ్, శరత్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అడవిని గాలికోది లేసి నట్లేనా,,,?

**పనులు ఆగమాగం చేసివదిలి వేసెననే ఆరోపనలు,**

**కూలిన చెట్లను కూలినట్లే ఉండే తీసిందెక్కడా?,**

**పట్టీపట్టనట్లుగా పై అదికారుల వ్యవహారం,**

**చెట్లుకూలిన ఏడాదికి పనులు అవికూడ**

**అసంపూర్తిగానే,**

**మిగిలిన చెట్లపనులూ వదిలేసుడేనా?,**

**మొక్కపెట్టేది లేదు, , ముక్కలు తీసేది ఉండదు.**

*తాడ్వాయి(ప్రభాతవార్త(16ఫిబ్రవరి)*



మానవాలి మనుగడకు దోహదపడుతుందని,అందరు అంటారు. కాని మానవాలి మనుగడ కాదు అటవిశాఖ అధికారులకు దోహద పడుతుందనడం సరియైందనే విధంగా అటవీశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారనె ఆరోపనలు వస్తుణ్ణాయి. తాడ్వాయికి కూతవేటు లో మేడారంవెల్లే రోడ్డుకు పోయిన ఏడాదిలో ఆగస్టు 30 గారిదమారం,బీవత్సవం, తుపాను కురిసింది. దీనీప్రభావం అడవిపై పడింది తాడ్వాయినుంచి 6 కిలో మిటర్లు దూరంలో అడవిలో వేలచెట్లు పెద్దెగి, టేకు, లక్షల విలువగల చెట్లుకూలాయి.ఎవరొచ్చినా చూసిపోయి ఆరునెలలకు జాడతేలారు. తు,తూ మంత్రంగ పనులు!! ఖి కూలిన చెట్లను టెండర్లు పిలిస్తె ఇద్దరు వచ్చికలప టెండర్లు పట్టామని నాలుగు ట్రాక్టర్లు పెట్టుముషన్ల ద్వారా కొంతమేరకు ముక్కలను తరలించారు ఎక్కడి అడవి అక్కడే కూలిన చెట్లుఉన్నాయి. మిగిలిన చెట్లపనులు వదిలే వేశారని ఆరోఫనలు, వస్తున్నా రయి.వీల్లు పనులు ఏం చేసినట్లో ఏమిచేపించినట్లో అనిఆరోపనలు వస్తున్నాయి. కోట్లరూపాయల విలువచేసే టేకు,పెద్దేగి, జిట్రేగి మద్ది చెట్లు తుపాన్ కు కూలిపోయాయి. ఇప్పటికి మొక్కపెట్టలేదు. కూలినచెట్లను తొలగించలేదు. అడవంతా పై అధికారులు పట్టించు కోకుండా గాలికి వదిలేశారనె వమర్శలు వస్తున్నాయి. పట్టెకెల్లినవి కొంచెం,వదిలినవి బాగా, అనేవిధంగా ఉన్నాయి. మేడారం రోడ్డుకే ఈసంఘటన జరిగింది. జాతరకు వెల్లె భక్తులు చూసి అంతేగాక అడవినష్టపోతె అటవి శాఖ అధికారులు ఎలా నిద్ర పడు తుంది .అని ప్రశ్నిస్తున్నారు . కోట్లలో నష్టమే కథా? ఖి కూలిన అడవులతొ వదిలేసిన చెట్లుకోట్లలో నష్టంవాటిల్లుతుంది. జిల్లాపాలనా అధికారి డి ఎఫ్ ఓ నిశబ్దంగా ఉండటంలొ అంతర్యం ఏమిటని జిల్లాప్రజలు, ఉద్యోగులు,యవకులు, మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతం అయితె ఎశరూ చూడరు కానిమండల కేంద్రానికి కూతవేటు దూరం మేడారం వెల్లెరోడ్డకు జరిగిన దుర్ఘటన

మెట్‌పల్లి వార్త



## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



జమ్మికుంట పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో జరుగుతున్న 16 వ వార్శికోత్సవాల్లో భాగంగా ఆదివారం జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు దంపతులు శ్రీ లక్ష్మి గణపతి సాయిబాబా దేవాలయంలో సాయిబాబాని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు దంపతులను శాలువాలతో సత్కరించారు. వారు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా మాజీ మంత్రి 50 వసంతాల పెళ్లిరోజు..

### అభిమానుల మధ్య మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్ శ్యామలదేవి దంపతుల 50వ పెళ్లి రోజు వేడుకలు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల పట్టణంలోని మాజీ మంత్రి వర్యులు గొడిసెల రాజేశం గౌడ్ శ్యామల దేవి దంపతుల 50 వసంతాల పెళ్లిరోజును తన నూతన భవనంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అర్చకులు వేద మంత్రాలతో అక్షంతలు వేసి ఆయురోగ్యాలతో ఉండాలని ఆశీర్వాదం చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడుకు కోడలు గొ డిసెల రణధీర్ విజయలక్ష్మి, జి.ఆర్. దేశాయ్ మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పుల్లూరి సత్యనారాణ, మాజీ ఎంపీపీ పాలెపు రాజు, అడ్వకెట్ చంద్ర ప్రకాష్,గంగిపెల్లి శేఖర్, గంగిపేల్లి వేణుమాధవ్, మాజీ కౌన్సిలర్ ఎలా మాద్రి సంధ్యారాణి కిషోర్, అక్కినపల్లి కాశీనాథం, పెడం చిన్న గంగాధర్, పవన్, గర్షకుర్తి శంకర్, సల్లురి రాజా గౌడ్,కోటగిరి సాగర్ గౌడ్ గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, పాత్రికేయులు గుడిసెల రమేష్ మల్యాల సతీష్ కుమార్, గర్వందుల రమేష్ గౌడ్, చెప్యాల రాజశేఖర్, అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బిఎమ్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొండ బత్తిని గంగాధర్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



బి ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా కుండబత్తిని గంగధర్ ను నియమించారు భారతీయ మజ్దూర్ సంఘ జిల్లా సమావేశం శనివారం స్థానిక మేరు సంఘ భవనం జగిత్యాలలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర సంఘటన కార్యదర్శి(బిఎంఎస్.) రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బి ఎం ఎస్ స్థాపించి 70 సంవత్సరాలలో సాధించిన ఘన విజయాల గురించి తెలుపుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటుందని. బీడీ కార్మికులు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల గురించి తెలిపారు ఇట్టి సమావేశంలో బీడీ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు మోత్కూరి సుధీర్ కుమార్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్. తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏదు లాపురం సత్యనారాయణ మరియు30 మంది కార్మికులు పాల్గొని కొండ బత్తిని గంగాధర్ ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట ,ప్రభాతవార్త



మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3 వ మహాసభ కరపత్రం ఆది వారం ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్య దర్శి కడారి రాములు మాట్లాడుతూ 1996 లో భవన నిర్మాణ కార్మికుల కోసం ,భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగిందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్మికులకు లేబర్ కార్డులు రెన్యువల్ అయ్యాయని , బిఆర్ఎస్ ప్రభుత్వము సమయములో కార్మికుల వేలి ముద్రలు రాక తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలని కోరారు .ఈ నెల 21 న వేములవాడ పుల్లయ్య భవన్ లో జరగనున్న భవన నిర్మాణ కార్మికుల 3 వ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు,ఎదురుగట్ల ఎల్లయ్య , బైరి శేఖర్ ,సుదగోని వర్ధరాములు , తాడూరి.రాజయ్య,తాదూరి విజయ్ కుమార్, ఎర్రం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

ఇల్లంతకుంట , ప్రభాతవార్త



పట్ట భద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బల పరిచిన అభ్యర్థి అంజిరెడ్డి, మలక కొమురయ్య ల విజయానికి కృషి చేయాలని మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ పేర్కొన్నారు . ఎమ్మెల్సీ బూత్ ఇంఛార్జి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కూటమి సభ్యులతో ఆదివారం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న పోలింగ్ జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి హరీష్, పండుగ లచ్చయ్య, పినకాసి అనిల్, పిల్లి గోపాల్, చింతలపల్లి శ్రీనివాస్, పండుగ శ్రీకాంత్, కొలనూర్ ముత్తక్క, రవి, చక్రాల కార్తిక్, పయ్యావుల బాలయ్య, దూది సుధీర్, కొల సంతోష్ గౌడ్, చిట్యాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## గాలిపెల్లిలో ఉచిత మెగా ప్రజా వైద్య శిబిరం

ఇల్లంతకుంట , ప్రభాతవార్త



మండలంలోని గాలిపెల్లి పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గాలి పెల్లి వాస్తవ్యులు డాక్టర్ తాటికొండ అనిల్ కుమార్ శ్రీధన్వి న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యం లో నిర్వ హించిన వైద్య శిబిరంలో బిపి కొలస్ట్రాల్,షుగర్ , (బయోతేసిమెట్రి నరాల పరీక్ష) పక్షవాతం , మూర్ఛ వ్యాధి , తలనొప్పి, వెన్ను పూస , నడుము నొప్పి, తిమ్మిర్లకు సంబందించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు .రోగులకు ఉచిత మందులు అందించారు. దాదాపు 500 మందికి పరీక్షలు చేసి మందులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది , గ్రామ ఆర్ఎంపీ డాక్టర్ దుర్గాప్రసాద్ , మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి శ్యామలాదేవి ,మాధవ రెడ్డి ,పులుగారి చంద్రారెడ్డి, అనందరెడ్డి , మల్లుగారి వాణి దేవేందర్ రెడ్డి లు , గ్రామస్తులు పాల్గొన్నారు .

## మాల మహానాడు గ్రామ కమిటీ ఎంపిక

ఇల్లంతకుంట , ప్రభాతవార్త



మండలము లోని గాలిపెల్లి గ్రామములో ఆదివారం మాల మహానాడు గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా దండి రాజేశం, ఉపాధ్యక్షులు న్యాత పోచయ్య, కార్యదర్శి సొల్లు దామోదర్ , కోశాధికారి దసనం స్వామి, ఆర్గనైజర్ గా దండి మల్లేశం, దండి ఎల్లయ్య ,ప్రచార కార్యదర్శి దండి మహేందర్, ముఖ్య సలహాదారుగా దండి పోచయ్య, దండి స్వామి, దండి శంకరయ్య, బొలుమాల సాయిలు, దసనం ఆంజనేయులు, దండి సురేష్ లను ఎన్నుకున్నారు. మాలల అభివృద్ధి కి కృషి చేస్తానని అధ్యక్షుడు పేర్కొన్నారు .

## నేడు మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట , ప్రభాతవార్త



నేడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రములోని బస్ స్టాండ్ ఆవరణలో జరిగే జన్మదిన వేడుకలకు పార్టీ ప్రతినిధులు, మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, సహకార సంఘాల అధ్యక్షులుఅన్ని కుల సంఘాల ప్రతినిధులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్ష ,కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .

## వేసవి ఎండల తీవ్రత వడ దెబ్బ పై సారథి కళాకారుల కళా ప్రదర్శన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



వేసి ఎండ తీవ్రత వడదెబ్బపై తెలంగాణ సంస్కృతి కళాకారుల సారధి ఎడమల శ్రీధర్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో ఆదివారం కళ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి కాలం లో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు వేసవికాలం లో అధికమైన ఎండలు వడగాలులు తీవ్రత దృశ్య ప్రజలందరూ అప్రమత్తత మై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జాగ్రత్తలను తెలిపారు. రానున్న కొద్ది రోజుల్లోనే అధిక ఉష్ణోగ్రతలు మండేఎండలు తీవ్ర మైన వడగాలులు వీచే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ గారు గ్రామ గ్రామాన పట్టణం లో ప్రజలను అప్రమత్తం చేయుటకు సారథి కళాకారులు విస్తృత మైన ప్రచారం చేయాలని సూచించారు అని తెలిపారు. ప్రజలు వేసవి కాలం లో తీసుకో వలసిన జాగ్రత్తలు తప్పకుండా పాటించాలనీ కూలి పనికి వెళ్ళేవారు. ఉదయం సాయంత్రం పనులు చేసుకోవాలనీ ఎండ లో పని చేసే తప్పుడు బయటికి వెళ్లినప్పుడు తల పాగ టోపి గొడుగు మంచినీరు వెంట తీసుకు పోవాలని ఎండవడ దెబ్బ తగిలిన వారికి చల్ల నీటినీ తాగించి తడిగుడ్డ తో తుడిచి నిమ్మరసం ఉప్పు కలిపి తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని అర గంటకు ఒకసారి మంచి నీరు తీసుకోవాలని వివరిస్తూ పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమములో కళా కారులు శ్రీరాముల రామచంద్రం , గద్దం శ్రీనివాస్ , వంతడుపుల గణేష్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బాదం

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ గారి సిసి అయినా భరత్ కుమార్ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు కాసిడి సుదర్శన్ రెడ్డి, రైస్ మిల్లర్లు మహిపాల్ రెడ్డి, రేపాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## మజీద్ కమిటీ అధ్యక్షునిగా మోలానా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్లలో జరిగిన మజీద్ కమిటీ అధ్యక్ష ఎన్నికల్లో సయ్యద్ సమీ అధ్యక్షుడిగా విజయం సాధించారని ఎన్నికల అధికారి ముంతాజ్ తెలిపారు. ఆదివారం సిరిసిల్ల మస్జీద్ కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన ముస్తఫా పై 20 ఓట్ల ఆదిక్యతతో గెలుపొందిన సయ్యద్ సమీ (మోలానా ) గెలుపొందాడు. మొత్తం ఓట్లు 772కు 682 పోల్ అయ్యాయి అందులో 4 ఓట్లు చెల్లనివి కాగా 349 సమీ (మోలానా )కు, 329 ముస్తఫాకు రాగా, 20 ఓట్ల మెజారిటీ తో సమీ గెలుపొందినట్లు ఎలెక్షన్ ఆఫీసర్ ముంతాజ్ తెలిపారు. పలువురు నాయకులు, గురువులు పెద్దలు అభినందనలు తెలిపారు

## ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకై బిజెపి నాయకులు ప్రచారం

గంభీరావుపేట: ప్రభాతవార్త:



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య లను గెలిపించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రం లో బిజెపి నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జ్ మద్దుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, సీనియర్ నాయకులు రాజు గౌడ్, పత్తి స్వామిరాజ్, రాజిరెడ్డి, రవి గౌడ్, సర్వోత్తమ్, డాక్టర్ సత్యనారాయణ, ఎర్ర భాస్కర్, నరసింహులు, రమేష్, కోక్కు దేవేందర్, రాజు పుల్య నాయక్ యాదవ్ రాజయ్య లతోపాటు పలువురు ప్రచారంలో పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరించిన బడే నాగజ్యోతి

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత, టిఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గారి కోటి వృక్షార్చన గ్రీన్ ఇండియా చాలెంజ్ పోస్టర్ ను ములుగు జిల్లా కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి తెలిళి పార్టీ ములుగు నియోజక వర్గ ఇన్చార్జి శ్రీమతి బడే నాగ జ్యోతి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ములుగు ఇంచార్జ్ లాంజపెల్లి ప్రవీణ్, ములుగు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ రమేష్ రెడ్డి. గారు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఘరిగా రఘు.వేముల పెల్లి బిక్షపతి.మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య మండల కోఆప్షన్ సభ్యులు ఎండి యూనిస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బొమ్మినేని సురేష్ రెడ్డి, దేవర రాజు, విజయ, పుర్రె స్వరూప కొమరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కు భూమి పూజ



**వీణవంక, (ప్రభాత వార్త):**
వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో శనివారం గ్రామ దేవతలైనా భూ లక్ష్మి, మా లక్ష్మి - బొడ్రాయి, పోచమ్మ విగ్రహ ప్రతిష్టకు గ్రామస్థుల హాజరు కాగా అర్చకుడు నరసింహాచార్యులు వేద మంత్రోచ్చరణల మధ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు మాట్లాడుతూ వచ్చే నెల 3 నుండి 6 వ వరకు ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ గ్రామ మాజీ సర్పంచులు మోరే సారయ్య, గొట్టె ముక్కుల సంపత్ రావు, మాజీ ఉప సర్పంచ్ చొప్పరి తిరుపతి తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వృక్షార్చనతో తెలంగాణ జాతిపితకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుదాం

**బోయినిపల్లి, (ప్రభాత వార్త):**
బోయినిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి



కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి వృక్షార్చన పోస్టర్‌ను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విడుదలను చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన (హరిత సేన వృక్షార్చన) కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఈ నెల 17వ తారీఖున ప్రతి గ్రామంలో మూడు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. కేసిఆర్ హరిత హారంతో రాష్ట్రాన్ని మంతటా మొక్కలు నాటి రాష్ట్రాన్ని పచ్చగా చూడాలని ఎంతో కృషి చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు గుంటి శంకర్, చిందం రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రమేష్, బోయిని రాజు, దాసరి సుధాకర్, ఎండి. హైమద్ హుస్సేన్, కాపు సంఘం అధ్యక్షులు బుర్ర రాజు, దూస మధు, గుర్రం జగన్ గౌడ్, ఎడపెల్లి శ్రీరాములు, వాసల శ్రీనివాస్, కట్ల లింగయ్య, పొత్తూరి రాజేంద్ర ప్రసాద్, బుర్ర పూర్ణ చందు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

**వేములవాడ టౌన్, (ప్రభాత వార్త):**



వేములవాడ ఏసిపి ఆఫీస్‌లో ఎస్. శేషాద్రిని రెడ్డి ఐపిఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీలుద్దీన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వేములవాడ, వెంకటేశ్వర్లు చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్, బి. వీర ప్రసాద్ వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్ వేములవాడ రూరల్ సిఐ, వేములవాడ సబ్ డివిజన్ కి సంబంధించిన పోలీస్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అన్వర్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపాలిటి రాష్ట్రంలో రెండో స్థానం

**-- కమిషనర్ సమ్మయ్య**

**జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాత వార్త):**
హుజురాబాద్ మున్సిపాలిటీ రాష్ట్రవ్యాప్తంగా ఇంటి పన్నుల వసూలులో రెండవ స్థానంలో నిలిచిందని హుజురాబాద్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.... హుజురాబాద్ మున్సిపాలిటి ఇంటి పన్ను వసూలు విషయంలో గతంలో ఐదో స్థానంలో ఉండేదని, తాను కమిషనర్ గా వచ్చిన తర్వాత ఉద్యోగుల సహాయంతో తీసుకున్న చర్యల మూలంగా 2.03 కోట్ల రూపాయలు వసూలు చేసి రాష్ట్రంలో 76.95 శాతం వసూలు చేసిన మున్సిపాలిటీగా రికార్డు సాధించిందని అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు కట్టె వారి సంఖ్య 9431 మంది ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి మున్సిపాలిటి 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించిందని, ప్రభుత్వ నిర్దేశం ప్రకారం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచే విధంగా ఉద్యోగుల, ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు.



## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త):**
బంజారాల దేవుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు శనివారం హుజురాబాద్ పోస్ట్ ఆఫీస్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంత్ సేవాలాల్ చూపిన మార్గం ప్రజలు ఆచరించడానికి అహింసా మార్గంలో ఆయన పయనించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా కార్య ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు యు. మహేందర్, ఎస్టీ పోస్టల్ అసోసియేషన్ డివిజన్ నాయకులు బానోత్ తిరుపతి నాయక్, పోస్ట్ మాస్టర్ చిలుకమారి ప్రవీణ్, ఏఐపిఈయు గ్రూప్ - సి బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజినీకాంత్, ఉద్యోగులు సందీప్, మోలుగురి శ్రీనివాస్, అనిల్, గౌరవ్, సంకటి హరీష్, బండి సతీష్, మొలుగు స్వామి, మదుపు రాజేష్, ల్యాందిగే శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అంబాల వైన్ షాప్ వద్ద గలాట కేసు నమోదు : ఎస్ఐ వీరభద్రరావు

**కమలాపూర్, (ప్రభాత వార్త):**
శుక్రవారం కమలాపూర్ మండలంలోని అంబాలలో వైన్ షాపు పర్మిట్ రూమ్ లో జరిగిన ఘర్షణకు సంబంధించి అంబాల గ్రామ నివాసి సందీప్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడిందని, ఫిర్యాదు ప్రకారం అంబాల వైన్స్ పర్మిట్ రూమ్ కి వెళ్లి మద్యం సేవిస్తుండగా గోల్కొండ ఉదయ్ తేజ, అతని మిత్రులు పర్మిట్ రూంలోనికి రెండు ఆటోలతో వచ్చి హారన్ అదే పనిగా కొడుతుండగా గంధసిరి నగేష్ అను అతడు అలా ఎందుకు హారన్ కొడుతున్నారని అనడంతో వారి మధ్య ఘర్షణ మొదలవగా ఘర్షణను ఆపడానికి సందీప్ జోక్యం చేసుకున్నప్పుడు ఉదయ్ తేజ, అతని స్నేహితులు అతనిపై బీర్ సీసాలు, కర్రలతో దాడి చేశారని ఆరోపించారు. అతనిపై దాడి చేసినందుకు గాను వారిపై సందీప్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరభద్రరావు తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త):**
ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను జమ్మికుంట సిఐ వరంగంటి పట్టుకున్నారు. శనివారం జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ వరంగంటి రవి తన సిబ్బందితో ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా అగ్రికల్చర్ మార్కెట్ కొత్తపల్లి రోడ్డు దగ్గర ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 03 ఈజెడ్ 9462 నంబర్ గల ట్రాక్టర్ లో జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన అడ్డూరి రమేష్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవి తెలిపారు.




## మహిళ సహాయత కమిటీలకు శిక్షణా కార్యక్రమం



**కమలాపూర్, (ప్రభాత వార్త):**
శనివారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామ పంచాయతి భవనంలో మహిళ సహాయత కమిటి సభ్యుల కోసం ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళలను శక్తివంతం చేయడం, వారి సమస్యలను అట్టడుగు స్థాయిలో పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుని నిర్వహించారు. మహిళల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో మహిళా సహాయక కమిటీల ప్రాముఖ్యతను శిక్షణ సమన్వయకర్త ఇందిరా వివరించి చెప్పారు. కమిటి సభ్యులు మహిళల సమస్యల గురించి తెలుసుకోవాలని, మద్దతునిచ్చే సంస్థలు, వ్యవస్థలపై జ్ఞానం కలిగి ఉండాలని ఆమె వివరించి చెప్పారు. మహిళల స్వయం సహాయక బృందాలు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, ఆశా కార్మికులు, యువత, సంస్థ సభ్యులు, రైతుల యూనియన్ నాయకులు, వార్డు సభ్యుల సభ్యులతో కూడిన కమిటిలు, హింస, వేధింపులకు భయం లేకుండా మహిళలు జీవించగల సమాజాన్ని సృష్టించే దిశగా కృషి చేస్తాయని అన్నారు. కమిటి సభ్యుడు లావణ్య గ్రామంలో మహిళల సమస్యలను పరిష్కరించడానికి వివిధ విభాగాలతో, సమన్వయంతో కమిటీలు పని చేయవలసిన అవసరాన్ని ఎత్తిచూపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల గ్రామ మహిళ సహాయత కమిటి సభ్యులు, సహాయత కమిటి సభ్యులు విఓఎ లు లావణ్య, హైమ, పద్మ, మమత, సర్వోదయ సంస్థ కో ఆర్డినేటర్ శ్రీలత పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):**
జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన అయిత రాజ్య లక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్తికేయుడు రాధాకృష్ణ తల్లి రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, కాంగ్రెస్ నాయకులు రాచపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ మరింత బలోపేతం..

### రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్ నియామకం...

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..హర్షం వ్యక్తం.

*మానకొండూర్, ప్రభాతవార్త:*

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జీ గా మీనాక్షి నటరాజన్ నియామకంపై కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదివారం ఓ ప్రకటన ద్వారా మీనాక్షి నటరాజన్ నియామకంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని, ఆమె అనుభవం, నాయకత్వం ద్వారా రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందనే ఆశాభావాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులంతా పార్టీ కొత్త ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ కు పూర్తి సహకారం అందించడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు.



## నూతన కార్యవర్గానికి సన్మానం

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ ఆల్ ఫోర్ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకున్నారు.ఆదివారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల



కమలాకర్ ను వారి క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను సంఘ బలోపేతానికి కృషి చేయాల్సిందిగా ఎమ్మెల్యే గంగుల సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు కానుగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి జాప మునీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బాబా, గౌరవ అధ్యక్షుడు వడ్లూరు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. చీ

## క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

### మాజీ మేయర్, ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్..

*తిమ్మాపూర్:ప్రభాత వార్త :*

ఆటల్లో గెలుపోటములు సహజమనీ, గెలిచినప్పుడు పొంగిపోకుండా.. ఓడినప్పుడు బాధపడకుండా ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కరీంనగర్ మాజీ మేయర్, ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరగ్గా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆటలతో శారీరక దారుఢ్యం మెరుగుపరడమే కాకుండా మానసికోల్లాసం కలుగుతుందన్నారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, అందరితో స్నేహపూర్వకంగా మెదులుకోవాలని సూచించారు. అనంతరం ఫైనల్ మ్యాచ్ లో తలపడి విజేతగా నిలిచిన అన్నారం జట్టుకు ట్రోఫీతో పాటు 20వేల నగదు బహుమతి, రన్నర్ గా నిలిచిన మన్నెంపెల్లి జట్టుకు 10వేలతో పాటు ట్రోఫీని అందజేశారు. టోర్నీకి సహకరించిన నిర్వాహకులు, గ్రామస్తులు, ఆయా గ్రామాల నుంచి వచ్చిన టీం సభ్యులకు పొన్నం అనిల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు గోవింద రావు, గుంజపడుగు హరిప్రసాద్, భరత్ కుమార్ శర్మ, నార్ల అశోక్, గుర్రం జగదీష్, కొలిపాక కిరణ్, గుంటి వెంకటేష్, కామెర సంపత్, సుధగోని శ్రావణ్, పార్నంది సంపత్, సుధగోని సదయ్య, దరిపల్లి వేణుకుమార్, ఆర్గనైజర్లు గుంటి రాజు, బోయిని శ్రీకాంత్, పైడిపాల సంజయ్, ఆశోద సాగర్, కొలిపాక చింటు, బీనపల్లి అజయ్, అక్కపల్లి అనిల్, శ్యామ్ సుందర్, ఆంజనేయులు పాల్గొన్నారు.



## పగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలు..

### పట్టించుకోని గ్రామ అధికారులు..

*మానకొండూర్, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలోని ప్రధాన రహదారి అయిన వెల్ది పచ్చునూర్ కు వెళ్లే చౌరస్తా వద్ద ఉన్న విద్యుత్ దీపం ఆదివారం మధ్యాహ్నం వరకు వెలుగుతూనే ఉన్న దృశ్యం ప్రభాతవార్తకు కెమెరాకు చిక్కింది. గ్రామంలో చౌరస్తా వద్ద ఉన్న విద్యుత్ దీపం వెలుగుతుందని, ప్రజలకు అవసరమున్న చోట దీపాలు వెలగట్లేదని సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు గ్రామ పాలన అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపించారు.

## బాధిత కుటుంబానికి మిలీనియం యూత్ లక్ష ఆర్థిక సాయం

*చిగురుమామిడి, ప్రభాత వార్త*

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దుడ్డెల శ్రీనివాస్ కుటుంబాన్ని అతని మిత్రబృందం అయిన మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం రోజున పరామర్శించి , వారి అసోసియేషన్ తరపున 51000 రూపాయల ఆర్థిక



సహాయం అందించారు. అంతకుముందు హాస్పిటల్ చికిత్స వైద్యఖర్చుల నిమిత్తం కూడా 50000 రూపాయలు అందించడం జరిగినట్లు వారు తెలిపారు. మొత్తంగా మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి 1,01,000 రూపాయల ఆత్మీయ ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మిలీనియం ప్రెసిడెంట్ తిప్పారపు సురేష్ , జనరల్ సెక్రటరీ చిప్ప తిరుపతి, ఉపాధ్యక్షుడు పరుపాటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి లంకసిరి శ్రీనివాస్ , జాయింట్ సెక్రటరీ అప్పాల రమేష్ సభ్యులు పరకాల రమేష్ , దుడ్డెల రాజు , కోరండ్ల సంపత్ రెడ్డి , బండారి రవికుమార్, కొత్తపల్లి సునీల్ , నూకల వెంకన్న , బాషబత్తిని శ్రీనివాస్ , కట్టుకోజ్వల ప్రశాంత్ చారీ , గోపగోని గంగాధర్, రజకసంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

### బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్

*చిగురుమామిడి, ప్రభాత వార్త*

చిగురుమామిడి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించి నటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథులుగా బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ హాజరై భారతీయ జనతా పార్టీ బలపరిచిన చిన్నమైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించడం జరిగింది. అంతేకాకుండా దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ అంజి రెడ్డి మొదటి నుంచి సేవా గుణం కలవారని, తన సొంత నిధులతో అనేక స్కూళ్లకు వాటర్ ప్లాంట్,లు పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించిన వారని, అంజిరెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగ యువకుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మరియు ఎమ్మెల్సీ 276 బూత్ ఇంచార్జీ పొన్నం శ్రీనివాస్, ఎమ్మెల్సీ 277 బూత్ ఇంచార్జి బుద్ధార్థి మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు పెనుకుల సంపత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బొల్లి రమేష్, బూత్ అధ్యక్షులు దొంత కరుణాకర్, ముదిగిరి రాజు, బొల్లి సాయికుమార్, మల్లం సతీష్, బొల్లి అనిల్, పొన్నం శ్రీకాంత్, ముడికె భాను ప్రకాష్, మారుపాక సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## సైబర్ నేరాలపై అవగాహన

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



నేటి యువకులు, విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో యువకులకు సైబర్ నేరాలపై అవగాహన హుజురాబాద్ ఏఎస్ఐ కమల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత ఫోన్ కాల్స్ కు స్పందించరాదని, దానివల్ల నష్టపోతామని అన్నారు. తెలియని వ్యక్తుల ఫోన్లను ఎత్తడం, వారికి రిప్లై ఇవ్వడం వల్ల మన ఫోన్ హ్యాక్ చేయడం జరుగుతుందని, కొంత మంది అత్యాశకు పోయి తమ బ్యాంకు పిన్ నెంబర్లు చెబుతుంటారని, దానివల్ల మనకే నష్టమని ఆమె తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరికి మన వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ వివరాలను తెలియజేయరాదని ఆమె అన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్న పోలీసులను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు వినయ్, ధనుష్, కిరణ్, రాజు, రాజశ్రీ, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ లో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఇటీవల హన్మకొండలో జరిగిన ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ పరీక్షలలో హుజురాబాద్ పట్టణానికి చెందిన విజ్ఞాన్ నెక్స్ విద్యార్థులు అత్యుత్తమ



ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర యాదవ్ అన్నారు. ఈ ఒలంపియాడ్ లో ఏ. సిరి చందన, ఎస్. అక్షర రాష్ట్రస్థాయిలో ర్యాంకులు, అవార్డులను కేయూ ఉప కులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ప్రశాంత్ రెడ్డి లచే అందుకున్నారని అన్నారు. అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేస్తున్న విజ్ఞాన్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్ డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, తిరుపతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో విద్యార్థుల ప్రతిభ

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఇటీవల సిరిసిల్లలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారని కరాటే మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఎస్కే జలీల్ తెలిపారు. కటాస్ లో వెన్నెల, గౌసియా, ఫాతిమా, జున్ను కావ్య, జి. సహస్ర, సిహెచ్ హర్షవర్ధన్, సాయి చరణ్ లు గోల్డ్ మెడల్స్, పి. అను శ్రీ కి సిల్వర్ మెడల్ లు సాధించారని ఆయన తెలిపారు.



# కార్యకర్తలకు దిశా నిర్దేశం :కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి

ప్రభాతవార్త సుబేదారి:

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ కోసం రూ. 10 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. మరో రూ. 10 లక్షల కోట్లు రుణాలరూపంలో ఇచ్చామన్నారు. రామగుండంలో రూ. 7వేల కోట్లతో యూరియా యూనిట్, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారుల కోసం రూ. 1.20 లక్షల కోట్లు, రూ. 80 వేల కోట్ల నిర్మాణం కొనసాగుతుందని, వరంగల్ స్మార్ట్ సిటీ పనులు, రామప్ప దేవాలయానికి రూ. 150 కోట్ల కేటాయింపు, యూనిస్కో గుర్తింపు, 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, కొమురవెల్లి రైల్వే స్టేషన్, సమ్మక్క సారాలమ్మ దేవాలయ అభివృద్ధికి రూ. 1000 కోట్లు, ఎయిమ్స్ ఆసుపత్రికి నిర్మాణానికి రూ.1350 కోట్లు, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ కు పచ్చజెండా, ఎన్టీపీసీ 850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, ఫ్లోటింగ్ యూనిట్, ఎరువులపై రూ. 60వేల కోట్ల సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి, గ్రామ పంచాయితీలకు రూ. 13వేల కోట్లు, ఇన్ కంట్యాక్స్ రూ. 12.75 లక్షల వరకు తగ్గింపు, జహీరాబాద్ లో ఇండస్ట్రియల్ పార్కు, ఐదు కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.

**2018లో బీఆర్ఎస్ చంకలు గుద్దుకున్నారు..**

ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం హనుమకొండలో విలేఖరుల సమావేశంలో ప్రసంగించి తెలంగాణకు ఏం చేశారనే వారి నోళ్లను ఆధారాలతో సహా నిరూపించి మూయించారు. ప్రాగా టూల్స్, ఐడీపీఎల్, హెచ్ ఎంటీ, ఆల్విన్ లాంటి అనేక సంస్థలు మూతపడ్డాయన్నారు. బయ్యారం సంస్థ స్థాపించాలంటే లాభమా? నష్టమా? అనే సర్వే ప్రకారం ముందుకు వెళతామన్నారు. బయ్యారంపై కేంద్రం ప్రకటన చేయలేదన్నారు. తామే ఏర్పాటు చేస్తామని 2018లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ లు చంకలు గుద్దుకున్నారని చెప్పారు. వాస్తవంగా ఆ సంస్థ రావాలనే తనకూ ఉందని, కానీ స్టీల్ లభ్యత ఉండదని తెలిసిన తరువాత ప్రజల డబ్బును నష్టం చేయలేమన్నారు.

**బీజేపీకి సానుకూల ఫలితాలు..**

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు ఉపాధ్యాయ, పట్టభద్రుల మూడు ఎన్నికల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మూడుస్థానాల్లో బీజేపీకి సుహృద్భావ వాతావరణం కనిపిస్తుందని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. బీజేపీకి ఈ ఎన్నికలు పూర్తి సానుకూల ఫలితాలను ఇవ్వబోతున్నాయని తెలిపారు. అసంతృప్తి జ్వాలలు.. బీఆర్ ఎస్ పట్ల వ్యతిరేకతతో గతంలో ప్రజలు మార్పు కావాలని కోరుకున్నారు. ఆ మార్పు రేవంత్ రెడ్డి ఉపన్యాసాలు, రాహుల్ ప్రసంగాలతో మభ్యపెట్టడం వల్ల అధికారంలోకి వచ్చారు. కానీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్యారంటీలు, హామీలు అమలు చేయడంలో, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో పూర్తి వైఫల్యం చెందింది. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అసంతృప్తి బాహాటంగానే వెళ్లగక్కుతున్నారు. బీఆర్ఎస్ కు పదేళ్లలో అసంతృప్తి రాగా, కాంగ్రెస్ ఏడాదిలోనే అసంతృప్తి సెగలు తగుతున్నాయి.

**మండలిలో అన్ని సమస్యలు లేవనెత్తుతాం..**

శాసనమండలి ప్రాధాన్యతను తగ్గించేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. సభ్యులందరినీ మూకుమ్మడిగా టీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉద్దేశ్యాలను దెబ్బతీశారు. ఈ కౌన్సిల్ ఉద్దేశ్యం ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను లేవత్తుతామన్నారు. సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలతో రాజ్యాంగ నిర్మాతలు లెజిస్లేటివ్ కౌన్సిల్ కు రూపకల్పన చేశారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల కోసం, స్థానిక సంస్థల ఉద్యోగుల కోసం అదనపు అవకాశాలను కల్పించారు. వీరి నేతృత్వంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ లో శాసనసభ చట్టం చేసి పంపిస్తే దానిపైన మరింత లోతుగా విశ్లేషణ పంపిస్తే వాటిపైన విద్యావంతులు మరిన్ని సూచనలు చేసి ప్రభుత్వానికి పంపించేవారన్నారు. ఈ రోజు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను శాసనమండలి ద్వారా నెరవేర్చాలని మూడు స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని ఉద్యమకారులు, జేఏసీలో పనిచేసిన సంఘాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతునిస్తున్నారు వారందరికీ



ధన్యవాదాలు తెలిపారు.

**బీజేపీ విజయం..**

సర్వోత్తం రెడ్డి వరంగల్, ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నారని అన్ని సంఘాలు, ఉపాధ్యాయులు అభిమానించే వ్యక్తి అని అన్నారు. బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నుంచి కొమురయ్య ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి అంజిరెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రజలు, పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఆశీస్సులతో విజయం సాధిస్తామన్నారు. నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్.. వందరోజుల్లో ఆరుగ్యారంటీ అమలు సంవత్సరం పూర్తి అయినా కాంగ్రెస్ వైఫల్యం చెందిందన్నారు. రైతాంగ, నిరుద్యోగులు, విద్యారంగం ఏ ఒక్కటి అమలు చేయలేని నిస్సాహాయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. ప్రతీ వారానికి ఒకసారి వైఫల్యాలను మళ్లించేందుకే ప్రజల్లో వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని కొత్త అంశాల వైపు మళ్లిస్తూ సీఎం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

**ఢిల్లీ పర్యటనలో మర్మం ఏమీ లేదు..**

**బీజేపీపై విమర్శలు తప్పా..**

ప్రతీవారం ఢిల్లీకి వెళ్లడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అక్కడి రాహుల్ మాటలను ఇక్కడకు మోసుకువచ్చి మోదీ, బీజేపీలపై విమర్శలు చేయడం తప్ప ఆయన చేపట్టే పర్యటనల్లో మర్మం ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రజలు అనేకమంది సీఎంలను, మంత్రులను చూశారని, పోలీసు నిర్భంధాలను, తూటాలను ఎదుర్కొని తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హామీలను తుంగలో తొక్కేలా వైఫల్యాల నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు.

**హామీలపై నిలదీస్తాం..**

శాసనమండలిలో అడుగడుగునా కాంగ్రెస్ హామీలను నిలదీస్తాం, ప్రశ్నిస్తామని ఇప్పటివరకు ఆ పార్టీకి ఇచ్చిన సమయం ఎప్పటికో పూర్తయి పోయిందని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాల ప్రకటన, ఫీజు రీయింబర్స్ మెంట్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు ఇవ్వలేని, బోధన కల్పించలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. టీచర్లు రిటైర్మెంట్ అయితే బెనిఫిట్స్ అందించలేని పరిస్థితుల్లో ఉందన్నారు. వేతన సవరణ కమిటీ ఇంతవరకూ ప్రభుత్వం దృష్టిలో ఆలోచించలేదన్నారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించాయి..**

నరేంద్ర మోదీ ప్రభుత్వం డీఎలు ఎప్పటికప్పుడు అందిస్తుందన్నారు. కానీ ఈ రాష్ట్రంలో అతీగతీ లేదన్నారు. బీఆర్ఎస్ అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించి కుటుంబం అంతా దోచుకున్నదని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దిశలో పాలిస్తుందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు అప్పుల పాలు చేశాయన్నారు. భూములు అమ్ముదాం, అప్పులపైనే ప్రభుత్వానికి దృష్టి ఉందని, హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ఈ ప్రభుత్వాలకు ఒక కార్యాచరణ ప్రణాళిక, రోడ్ మ్యాప్ లేదన్నారు. ఎక్కువ రోజులు ఆరోపణలు, విమర్శలు చేసినంత మాత్రాన తెలంగాణ ప్రజల కడుపు నిండదన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు.రాష్ట్రంలో దయనీయ పరిస్థితిలో ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీజేపీ ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు, ప్రజలకు అండగా ఉండాలనే మూడు స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. పట్టింపు, సానుభూతి, అండగా ఉండే శక్తి ఉందని అందుకే తాము పోటీలో ఉన్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఏ ఒక్క బీసీ సంఘమైనా కాంగ్రెస్ వేసిన సర్వేకు ఆమోదం తెలిపారా?అని ప్రశ్నించారు. బీజేపీ కులగణనను సమర్థిస్తుందన్నారు. బీజేపీ ఎప్పుడైనా బీఆర్ఎస్ తో కలిసిందా? అని అడిగారు. తాము కుంభకోణాలు, అవినీతిని ఎప్పటికీ సహించబోమన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

## జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలి

**టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్**

ఫిబ్రవరి 16, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో జర్నలిస్టులకు రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ తోపాటు యూనియన్ సభ్యులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. ఆదివారం నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన కిషన్ రెడ్డిని టీఎస్ జెయు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ రైల్వే శాఖ రాయితీ పాసులను పునః ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో రైల్వే మంత్రిత్వ శాఖ జర్నలిస్టులకు రాయితీ పాసులను రద్దు చేసినప్పటి నుంచి అక్రిడిటేషన్ జర్నలిస్టులందరూ వార్తలు, కథనాలు, తదితర ప్రెస్ సంబంధిత పనుల కోసం సొంత ఖర్చులతో ప్రయాణాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అంతే కాకుండా రైలులో ప్రయాణం చేసేటప్పుడు అదనపు మద్దతు అవసరమయ్యే కొన్ని వర్గాల ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉందని ఆ లేఖలో మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే జర్నలిస్టులకు తక్షణమే రైల్వే శాఖ రాయితీ పాసులను పునర్ ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సాధించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, నీరుటి శ్రీహరి, మంచోజు హరికృష్ణ, బేర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు కాని వారు రీ సర్వేలో పాల్గొనాలి

**కుల గణన రీ సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి.**

ఫిబ్రవరి16 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:

తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఎవరైతే వివిధ కారణాలచే నమోదు చేసు కూలేని వారి కోసం మరోసారి నిర్వహిస్తున్న సర్వే ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్, కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, కరీమాబాద్ మీ సేవా కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, ఆయా కేంద్రాల్లో రిసర్వే లో నమోదు వివరాల తీరును, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి ఫిబ్రవరి 28 వరకు సర్వేను నిర్వహిస్తారని, ఇప్పటి వరకు కుల గణనలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం తిరిగి అవకాశం



కల్పించిందని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వరంగల్ నగర వ్యాప్తంగా 3 ప్రజా పాలన సేవా కేంద్రాలైన పోచమ్మ మైదాన్ ఈసేవా కేంద్రం, కాశీ బుగ్గ సర్కిల్ ఆఫీస్ కేంద్రం, కరీమాబాద్ ఈ సేవా కేంద్రంలలో, నర్సంపేట తహసిల్ కార్యాలయంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిడబ్ల్యూఎంసీ వరంగల్ పరిధి లోని అన్ని వార్డులలో, నర్సంపేట మునిసిపల్ వార్డుల్లో స్వచ్ఛ ఆటోల, టామ్ టామ్ ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ఆయా వార్డులలో ఇంకను కుల గణనలో వివరాలు నమోదు చేసుకొని వారిని ప్రోత్సహించాలని సంధ్యారాణి అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040211111111 కి ఫోన్ చేసి కూడా నమోదు చేయవచ్చని, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, అలాగే ఆన్లైన్ లో ఫారం ని డౌన్లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఆన్లైన్ సర్వే ఫారం ద్వారా https://seeepcsurvey.cgg.gov.in సైట్ లో నింపి మరియు సంతకం చేసి దగ్గర లో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలలో ఇవ్వవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తి వివరాలను ఇవ్వాలని ఆదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, బల్దియా రెవిన్యూ అధికారి షాజాదిబేగం, పర్యవేక్షకులు హబీబుద్దీన్, ఆర్ ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరే కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సుకినే సంతాజి.

ప్రభాత వా ర్త ఎలకతుర్తి.

ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సుకినే సంతాజిని ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీ తెలిపారు. ఆదివారం మండలంలోని దామెర గ్రామంలో శివాజీ విగ్రహావిష్కరణలో శెట్టిపల్లి శివాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరె కులానికి ఆరె కులానికి చింతలపల్లి గ్రామానికి చెందిన సుఖిన సంతాజిచేసిన సేవలు



ఎనలేనివని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తించి, ఆయన సేవలు రాష్ట్రానికి అవసరమని, తెలిపారు. సంతాజి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు అధ్యక్షులు శివాజీకి, గౌరవ అధ్యక్షులు నాగూర్ల వెంకన్న, ఉపాధ్యక్షులు జెండా రాజేష్, సోమిడి అంజన్ రావులకు, కృతజ్ఞతలు తెలిపారు

## ముందస్తుగా ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలను ఐఎన్‌టియుసి



ఆధ్వర్యంలో ముందస్తుగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్ కేక్ కట్ చేసి పంచారు. అనంతరం మాట్లాడుతూ 95 ఏళ్ల వృద్యాప్యంలో కూడా కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం పోరాడుతున్న ఏకైక ప్రపంచ కార్మిక నాయకుడు డాక్టర్ సంజీవ రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తి మన తెలంగాణ చెందిన వారు కావడం మన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి గౌడ్, షిఫ్ట్ బాధ్యులు ఆరిఫ్, దిలీప్, తిరుమలేష్, సంజీవ్, శంకర్, యూనస్, ప్రవీణ్ రెడ్డి, సమ్మయ్య తదితరులున్నారు.

## కాంగ్రెస్ లో చేరిన జూలపల్లి మాజీ ఎంపీపీ,పలువురు నాయకులు

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణరావు

జూలపల్లి,ప్రభాతవార్త:

పెద్దపల్లి బీ ఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.ఆపార్టీకి చెందిన జూలపల్లి మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి,పలువురు నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పనితీరుకు ఆకర్షితులై జూలపల్లి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం ఎలిగెడు మండలం శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూలపల్లి మండల మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,గాండ్ల చంద్రయ్య,ముప్పిడి శ్రీనివాస్ లకు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న కరీంనగర్, మెదక్,ఆదిలాబాద్,నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు పిలుపునిచ్చారు.ఇతరులకు ఓటువేసి వృధా చేసుకోవద్దని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు.ప్రచారంలో భాగంగా ఈనెల 17న పెద్దపల్లి సమీపంలోని బంధంపల్లి స్వరూప గార్డెన్ లో ఉదయం



10:00గంటలకు నిర్వహించే సమావేశానికి పెద్దపల్లి నియోజక వర్గంలోని పట్టభద్రులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. సదస్సుకు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,సంఘసాని రాజారాంరెడ్డి,గంగిపెల్లి చొక్కయ్య, అలకొండ అనంతరెడ్డి,దాడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జయదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు

### పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని జవహర్‌నగర్‌లోని శ్రీశ్రీ జయదుర్గా, కనకదుర్గా దేవి దేవాలయంలో హోమ మహారుద్ర సహిత హోమ శతచండీ మహాయాగంలో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. దుద్దిళ్ల మనోహర్ అవధాని



ఆధ్వర్యంలో శ్రీరాంభట్ల శివ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ యాగం నిర్వహిస్తున్నారు. ఈ నెల 14 నుంచి 19 వరకు ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. మూడవ రోజు ఆదివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు చండీ రుద్ర హోమాలు, ఉదయం 10గంటల నుంచి అరుణ పాఠ సూర్య నమస్కారాలు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి రుద్ర చండీ హోమాలు, సాయంత్రం 6గంటలకు ప్రదోష పూజా మహా హారతి, మంత్ర పుష్ప పూజలను నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జ్ఞానమాలతో అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి

### కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతెన సంపత్, కార్మిక నాయకులు తోట వేణు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట చేపట్టే జ్ఞానమాల కార్యక్రమం అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతెన సంపత్, కార్మిక నాయకులు తోట వేణు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం వారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబులతో కలిసి గోదావరిఖని పట్టణంలో పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కలువల రాజేశం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన మంతెన సంపత్, తోట వేణుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సీఈవో, తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, సభ్యులు ఆర్నా కొండ వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొట్ల స్వామి, జిల్లా కో కన్వీనర్లు పోగుల రంగయ్య, దుబాసి బొందయ్య, గద్దల శశిభూషణ్, కలువల రాజేశం, అంతర్గాం మండల సీనియర్ నాయకులు ఉప్పులేటి పవన్ కుమార్, ఎఐటియుసి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎం.ఎ.ఖరీం, ప్రధాన కార్యదర్శి శనిగరం చంద్రశేఖర్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కొంకటి శ్రీకాంత్, ఆవునూరి రాంబాబు, మంతెన అశోక్, కుక్క సతీష్, సిహెచ్.రమేష్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు కృష్ణ చారి, కలవల సాగర్ తదితరులున్నారు.



పెద్దపల్లి వార్త

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు.

ఓదెల ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం ఫిబ్రవరి 17 సందర్భంగా ఆదివారం ఓదెల మండల కేంద్రంలో ముఖ్యఅతిథిగా మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్ పాల్గొని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటి కెసిఆర్ కు



ముందస్తు జన్మదిన వేడుకలను ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐ రెడ్డి వెంకట్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లు బోడకుంట నరేష్, బుద్దె కుమార్ నాయకులు బోయ సదానందం మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్ బోడకుంట మహేందర్ మాజీ డైరెక్టర్లు చింతం వెంకటస్వామి, చింతం మొగిలి,రాచర్ల కుమార్, ఉజ్జైతుల శంకర్, గద్దం శ్యామ్, సూత్రాల శ్రావణ్, మార్క రమేష్, కొండ్ర రవి పాల్గొన్నారు

## ఎన్‌బిటి ముబైల్ హిందీ పుస్తక లెబ్రరీ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.

అధికారిక బాష హిందీని ప్రోత్సహించడంలో భాగంగా ఎన్టీపీసీ రామగుండం నేషనల్ బుక్ ట్రస్ట్‌తో కలిసి ఎన్టీపీసీ ఏరియాలో ముబైల్ హిందీ పుస్తక గ్రెబ్రరిని ఏర్పాటు చేసింది. ఆదివారం ప్రారంభోత్స వానికి



ముఖ్య అతిథిగా ఎజిఎం హెచ్‌ఆర్ బిజోయ్ కుమార్ సిక్దార్ హాజరై ప్రారంభించారు. రాజ్య బాష హిందీని ప్రోత్సహించడంలో భాగంగా ఈ ముబైల్ హిందీ పుస్తక గ్రెబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సహస్ర లింగాల దేవాలయంలో ఘనంగా సంకట చతుర్థి వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త

జగిత్యాల మండల్ రూరల్ గ్రామం పొలాస సహస్ర లింగాల దేవాలయంలో ఆదివారం ఉదయం సంకట చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలోని సంకట చతుర్థి సందర్భంగా గణనాథునికి పలు పంచామృత అభిషేకాలను భక్తుల స్వహస్తాలతో వేదమంత్రాల మధ్య ఆలయ అర్చకులు పూజాక్రతులను నిర్వహించారు అనంతరం స్వామి వారిని పలు పుష్పాలతో చక్కగా అలంకరించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నలమాసు గంగాధర్ ఆలయ సభ్యులు భక్తులు తదితరులు ఉన్నారు

# రాగం పేటలో పరిశ్రమలు, మిల్లులు వ్యాపార సంస్థలు స్థాపించండి

... మాజీ ఎంపీటీసీ ల ఫోరం కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపు

**చొప్పదండి, ప్రభాతవార్త** చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలోపరిశ్రమలు, వ్యాపార సంస్థలు స్థాపించడానికి అత్యంత అనువైన ప్రదేశం అని వ్యాపారవేత్తలు తమ సంస్థలు రాగంపేట గ్రామంలో స్థాపిస్తే రాగంపేట గ్రామపంచాయతీ గ్రామస్తులు అన్ని విధాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.రాగంపేట గ్రామంలో భారత్ పెట్రోలియం పెట్రోల్ పంపు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని పంపు యజమాని భాగవతుల నరేష్ కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర రహదారి ఆర్నకొండ నుంచి రాగంపేట మీదుగా మల్యాల వరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నిధులతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో త్వరలో డబుల్ రోడ్డు నిర్మాణం కానున్నదని, విద్యుత్తు, పరిశ్రమలకు కావాల్సిన నీరుతో పాటు రాగంపేట గ్రామంలో వివిధ రంగాల్లో



నైపుణ్యం ఉన్న కార్మికులు పుష్కలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొమ్మరవేని భూమయ్య యామ మునిందర్, దీటి వెంకటేష్, అడిగొప్పుల సాయి కుమార్, గుండె వెంకటేష్, తీగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలి..

బీసీ సాధికారిత సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి..

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా లేదని తప్పుల తడకగా మారడంతో బీసీలకు అన్యాయం జరిగిందని ఆదివారం వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ఎదుట బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో అన్ని కులసంఘాలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో మున్నుకు కాపులతో పాటుగా అన్ని బీసీ కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందనీ,కావాలని సర్వే లో బీసీల జనాభ తగ్గించారని,ప్రభుత్వ సర్వేలో బీసీ జనాభ 51 శాతం ఉందని,ఈ ప్రభుత్వ సర్వేలో 46 శాతం చూపించారని,గతంలో కంటే ప్రస్తుతం 5 శాతం బీసీలను తగ్గించి చూపడం చాల అన్యాయం అని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వే,ప్రభుత్వాన్ని పాలించే వర్గాలకు అనుకూలంగా సర్వే జరిగిందని,ఈ సర్వేలో ఓసీ ల జనాభా గతంలో కంటే సుమారు 10 శాతం పెరిగిందని,బీసీ జనాభ గతంలో కంటే 5 శాతం తగ్గడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని,బీసీలకు 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని,బీసీలకు విద్య,ఉద్యోగాలలో జనాభ ప్రాతిపదికపై రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించాలని ప్రభుత్వాన్ని జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు. అలాగే ప్రస్తుతం ఈనెల 16 నుండి 28 వరకు చేపట్టనున్న సమగ్ర కుటుంబ కులసర్వే శాస్త్రీయంగా జరుగాలని,డోర్ లాక్ వలన ఇతర కారణాల వలన మిస్ అయిన కుటుంబాలతో పాటుగా,వలస వారిని,రోడ్డు ప్రక్కన గుడిసెలలో నివాసం ఉంటున్నవారిని,సంచార జాతులవారిని సర్వేలో నమోదు చేయాలని, రీసర్వే గడువు నెల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు..నిరసన కార్యక్రమములో బీసీ సంఘాల నేతలు తూపుకారీ సత్తయ్య, మారం కుమార్,కొండ కనుకయ్య,సీహెచ్.రామస్వామి గౌడ్,కూరగాయల మల్లేశం,కుంభం రవి , చేను హెలపతి, ఉయ్యాల భూమయ్య గౌడ్,కంశాని శ్రీధర్,చవాన్ అర్జున్,బొగ శ్రీధర్, ఎట్టం సాయి కృష్ణ,మిద్దె వినీత్ గౌడ్,ఎదుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# హరితహారం మొక్కలు దగ్ధం

చందుర్తి,ఫిబ్రవరి 16: ప్రభాత వార్త



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం మొక్కలు అగ్నికి అహుతవుతున్నాయి, విడతల వారిగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోడ్ల వెంట, ఖాళీ ప్రదేశాల్లో, పొలం గట్లపై నాటిన మొక్కలకు పంచాయతీ సిబ్బంది నిరంతరం నీళ్లు పోయడంతో ఏపుగా పెరిగి చెట్లుగా ఎదిగాయి. పచ్చదనాన్ని సంతరించుకొని నీడనిస్తూ బాటసారులకు కనువిందు చేస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా..ప్రస్తుత వేసవిలో వాటి ఆలనా పాలనా చూసేవారు లేకపోవడంతో నీరందక ఎండిపోతున్నాయి. ఆదివారం లింగంపేట గ్రామంలోని వీరుని గడ్డ శివారు వద్ద ప్రధాన రహదారికి ఇరువైపులా ఏర్పాటుచేసిన హరితహారం మొక్కలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో సుమారు 25 చెట్లు అగ్ని హోహుతికి కాలి బూడిదయ్యాయి. దీంతో పొగ కమ్ముకపోవడంతో వచ్చే పోయే వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తాయి.స్థానికులు కాలి పోయిన చెట్లను చూసి అయ్యో.. అంటూ చెల్లించి పోతున్నారు. సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలా జరుగుతుందని, హరితహారం లో భాగంగా నాటిన మొక్కలు,చెట్లను కాపాడే బాధ్యతను పంచాయతీ అధికారులు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# సింగిల్ విండో పాలకవర్గం పొడగింపు పై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..

చందుర్తి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల (పాక్స్) సింగిల్ విండోల పాలకవర్గాల పదవీకాలన్ని ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో వేములవాడ నియోజకవర్గ పరిధిలో సింగిల్ విండో చైర్మన్ లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి, బోకే అందజేసి శాలువాతో సన్మానించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలం పొడగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, ఏనుగు తిరుపతిరెడ్డి, రాం మోహన్ రావు, బండ నర్సయ్య, రేగులపాటి కృష్ణదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



# ఘనంగా ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు

చొప్పదండి, ప్రభాతవార్త



చొప్పదండి కాంగ్రెస్ పార్టీ యువత ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ లను పంపిణీ చేశారు ప్రేమ్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు కళ్ళేపల్లి శంకర్ జహంగీర్ వెంకన్న మావురం నాగరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కాంగ్రెస్ ప్రచారం

చొప్పదండి, ప్రభాతవార్త



కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులు ప్రచారాన్ని నిర్వహించారు ఈ మేరకు చొప్పదండి పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, దూస కైలాసపతి, గుంటి స్వరూప, యామ తిరుపతి, పాలూరు ప్రసాద్, ఎండిరజాక్, కొట్టె చందు, మహ్మద్ చాంద్ పాషా, చీకట్ల గంగరాజు, కళ్యాణపు శ్రీనివాస్, గుండేటి విజయ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సన్రైజర్స్ హై స్కూల్ విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ పెట్టం రాజు

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 13న బండారుపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించబడిన ట్రైయాతలాన్ అథ్లెటిక్స్ పోటీలు అండర్ 15 అండర్ 16 విభాగాలలో సన్రైజర్స్ పాఠశాల నుండి పాల్గొన్న విద్యార్థులు, డి. వెంకటేష్, ట్రైయాతలాన్, యు .కార్తీక్, జీ. వైష్ణవి అండర్ 14 బి గ్రూప్, మరియు ఆర్ నందు షార్ట్ పుట్ అండర్ 16 పోటీలలో పాల్గొని ఘనమైన ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పెట్టం రాజు గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, పి ఈటి ఋశ్రీకాంత్ మరియు సురేష్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ క్రీడా ముగింపు కార్యక్రమానికి హాజరైన ఎస్పీ శరత్చంద్ర పవర్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 16*





నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన మిషన్ పరివర్తన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా క్రీడా స్ఫూర్తితో హోరా హోరీగా సాగిన కబడ్డీ క్రీడా పోటీలు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ యువతకు మిషన్ పరివర్తన్ యువ తేజం అనే కార్యక్రమంలో ద్వారా జిల్లా వ్యాప్తంగా దాదాపు 450 జట్లు గత 15 రోజులుగా మండల స్థాయి,డివిజన్ స్థాయిలలో నిర్వహించి గెలుపొందిన అభ్యర్థులకు నేడు యం.జి కళాశాల మైదానంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కబడ్డీ క్రీడా ముగింపు పోటీలకు జిల్లా ఎస్పీ ముఖ్యతిదిగా పాల్గొని వీక్షించి మొదటి బహుమతిగా మిర్యాల గూడ, రెండవ బహుమతిగా నల్లగొండ,మూడవ బహుమతిగా దేవరకొండ జట్లకు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పోలీస్ శాఖ నిర్వహించిన కబడ్డీ పోటీల్లో యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటి హోరా హోరీగా పోరాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ గ్రామీణ యువతలో ఉత్సాహం పెంపొందిస్తుంది క్రీడా నైపుణ్యాలు వెలికితీసి వారిలో క్రీడా స్ఫూర్తి,క్రమశిక్షణ,స్నేహ భావం పెంపొదించుటకు గాను మరియు పోలీసులకు మరియు యువత మధ్య స్నేహ భావం పెంపొందిస్తూ నల్లగొండ జిల్లాను మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై, పెడ దారిన పడకుండా ఈ క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని,క్రీడల వల్ల మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం మరియు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. జీవితంలో ముందుకు సాగాలంటే క్రీడలు ఎంతగానో తోడ్పడతాయి అన్నారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులకి, ఆర్గనైజర్లకి, పోలీస్ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మోనిక ఐపీఎస్,యస్. బి డీఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,డీఎస్పీ విఠల్ రెడ్డి,సిఐలు రాజశేఖర్ రెడ్డి,నాగరాజు,కరుణాకర్,ధనంజయ, ఆర్.ఐ సురప్పా నాయుడు శాలిగౌరారం ఎస్ఐ సైదులు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

*కట్టంగూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



మండలంలోని బొల్లేపెల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ది యాదగిరి గౌడ్ ధనలక్ష్మిల కుమారుడు పెద్ది మహేందర్ గౌడ్ మనస్విల వివాహానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో రాష్ట్ర గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, కట్టంగూర్ మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, నార్కట్పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద సుక్కయ్య గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు కొండ శ్రీను గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, అయితగోని నరసింహ గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చాల వెంకన్న గౌడ్, బెజవాడ సైదులు, ముత్యాల లింగయ్య, బండారు కృష్ణ, మర్రి రాజారత్నం, ఎర్ర వెంకన్న, ఐతగోని సైదులు గౌడ్, బండారు ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక హజరత్ అబ్బాస్ దర్గా

**......ఉత్సవాలకు ముస్తాబవుతున్న దర్గా..**

**...ఈ నెల 21 నుండి 23 వరకు 56వ ఉర్సు ఉత్సవాలు**

**..ఉర్సు,మక్కా మహేశ్వరస్వామి కళ్యాణం ఒకేసారి నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత**

**....హాజరుకానున్న పలువురు ప్రముఖులు**





**చింతపల్లి,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో జాన్‌పహాడ్‌గా పేరుగాంచిన అజహరత్ అబ్బాస్ దర్గా ఉత్సవాలకు ముస్తాబవుతోంది. చింతపల్లి మండలం పికె మల్లేపల్లిలో కొలువైన ఈ దర్గా 56వ ఉర్సు ఈ నెల 21 నుండి ప్రారంభం కానున్నాయి. మూడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైద్రాబాద్, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు,ప్రకాశం,ఖమ్మం,వరంగల్, మెదక్ తదితర జిల్లాలనుంచి భక్తులు తరలి రానున్నారు.దర్గాను దర్శిస్తే శరీరంలోని రుగ్మతులు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

**ఓ వైపు ఉర్సు,మరోవైపు భక్త మహేశ్వరుడి కళ్యాణం:**

అజహరత్ అబ్బాస్ కిందిభాగంలో ఉండగా,గుట్ట పై భాగంలో మక్కా మహేశ్వరస్వామి ఆలయం ఉంటుంది.ప్రస్తుతం ఇక్కడ ఓ వైపు మహేశ్వరస్వామి ఉత్సవాలు,మరోవైపు దర్గాలో ఉర్సు జరగడం ఇక్కడి ప్రత్యేకత.ఇకపోతే హిందూ ,ముస్లీంల ఐక్యతకు ప్రతీకగా ఈ దర్గా నిలించిందని చెప్పవచ్చు.గుట్టపై శ్రీ వినాయకస్వామి, మహేశ్వరస్వామి, ఉమా మహేశ్వర దేవి,ఆంజనేయస్వామి ఆలయాలతోపాటు నవగ్రహ విగ్రహాలను ప్రతిష్టించారు.ఈ ఉత్సవాల సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన 75 అడుగల ఎత్తుగల మక్క మదీన శివలింగం నమూనా లంకరణలు అమితంగా ఆకర్షిస్తాయి.

**వెళ్లే మార్గం:** చింతపల్లి మండలం మాల్ ,కుర్మేడు కురంపల్లి,సాయిరెడ్డి గూడెం మొదుగుల,మల్లేపల్లి మీదుగా బస్సు సౌకర్యం ఉంది.ఉర్సు సందర్భంగా అన్ని రూట్లలో బస్సులను ఏర్పాటు చేశారు.3 రోజులు అన్నదానం ఉంటుంది.

**హాజరుకానున్న మంత్రులు,ఐఏఎస్ అధికారులు:**

అజహరత్ అబ్బాస్ దర్గా ఉత్సవాలలో 60 ఏళ్ల నుంచి ఈ ప్రాంతానికి చెందిన మంత్రులు, ఐఏఎస్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావడం ఆనవాయితీ. ఉత్సవాలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సినీమాటోగ్రఫీ,రోడ్లు,భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,మాజి మంత్రి కుందూరు జానారెడ్డి,నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠితోపాటు మాజి ఎమ్మెల్యేలు,మంత్రులు ,పలువురు అధికారులు ఈ ఉత్సవాకు హాజరుకానున్నారు.

## అభిమానుల అభివాదం

*నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 16*





అభిమానుల అభివాదాన్ని అందు కున్నారు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షు రాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.ఖమ్మం జిల్లా పర్యటన వెళ్తూ మార్గమధ్యలో నార్కట "పల్లిలో అభిమానులు పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ఆగి వారి స్వాగతాన్ని అందు కున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ బోనగిరి దేవేందర్, తెలంగాణ జాగృతి నకరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ డా.టీజీ లింగం గౌడ్ వారి కుటుంబ సభ్యులు బన్నీ, సూర్య తిరుమల, తారక్ రామ్,లు కలిసి ఆమెకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె జాగృతి బాధ్యులుగా వారు అందిస్తున్న సేవలను ప్రశంసించారు,సేవా కార్య క్రమాలను ముందుకు సాగించాలని సూచించారని తెలిపారు. చిన్నారులను ఆశీర్వదించారు.

## బిజెపి అభ్యర్థి గెలుపు పక్క - సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

*నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 16*

నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన పులి సర్వోత్తం రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నరని ధీమా వ్యక్తం చేశారు జిహెచ్ఎంసి సరూర్నగర్ బిజెపి కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల అధ్యక్షులు కొరివి శంకర్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో పలువురు ఉపాధ్యాయ ఓటర్లను కలిసి పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య,జిల్లా నాయకులు పాల్వాయి భాస్కరరావు,మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రవణ్ కుమార్, మెడబోయిన శ్రీనివాస్, తరాల శ్రీనివాస్,వడ్డేగోని రామలింగం,రామన్నపేట మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి,అజయ్,పానుగుల శివకుమార్ పాల్గొన్నారు.



## ప్రహరీ గోడ నిర్మించాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** స్థానిక గ్రంథాలయ భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని పలువురు కోరుతున్నారు. 1987లో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ముందుగా నడిగూడెం బస్టాండ్ లో ఉన్న ఒక గదిలో గ్రంథాలయాన్ని నిర్వహించారు. ఆ తర్వాత పక్కాభవనాన్ని నిర్మించారు. ప్రహరి గోడ లేకపోవడంతో గ్రంథాలయ ఆవరణలో పలు రకాల జంతువులు సంచరిస్తున్నాయి. చెత్తాచెదారం పేరుకుపోయింది. గతంలో అధికారులకు ప్రహరీ గోడ నిర్మాణ విషయమై తెలియజేశారు. నేటికీ అమలుకు నోచుకోలేదు. మండలంలో ఒకే శాఖ గ్రంథాలయం ఉంది. వివిధ రకాల పుస్తకాలు పత్రికలు గ్రంథాలయంలో పాఠకులకు అందుబాటులో ఉంచారు. నిత్యం ఎంతోమంది పాఠకులు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు పత్రికలను చదువుతారు. ప్రహరీ గోడ నిర్మించి ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

# హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా గొర్రె మహేందర్ నియామకం.

**.రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతులమీదగ నియమక పత్రం అందజేత.**

**హర్షంవ్యక్తంచేసిన మండల కాంగ్రెస్ నాయకులు**

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని ధామేర గ్రామానికి చెందిన గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు జిల్లా ఎస్సి సెల్ చెర్మేన్ పదవి బాధ్యతలు అప్పచెప్పినట్లు టీ పిసీసీ రాష్ట్ర చైర్మన్ నగరిగారి ప్రీతం అన్నారు ఈ నియా మకపత్రాన్ని అందుకొని . ఈ సంధర్భంగా గొర్రె మహేందర్ మీడియాకు వివరించారు వారు ఈ సంధర్భంగా మాట్లాడుతూ.... తన నియామకానికి సహకరించిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ న్న సీతక్క కొండ సురేఖ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు వారన్నారు కాంగ్రెస్ పార్టీ జెండాను పట్టుకొని ఊరు ఉరా తిరుగుతూ యువకులను చైతన్యం పరుస్తూ నా వంతు కాంగ్రెస్ పార్టీ బలో పేతం చేయుటకు సీనియర్లను అనుసరిస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుక వెళ్తానని ఈ సంధర్భంగా అన్నారు నియోజకవర్గంలో జిల్లాలో నా వంతుగా కృషి చేసినందుకు దక్కిన గౌరవంగా భావిస్తానని నాకు ఇచ్చినటు వంటి బాధ్యతలను పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు మీడియా ద్వార తెలిపారు.



# సర్వే వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కాజీపేట సర్కిల్ కార్యాలయంలో సిటిజన్ సెంటర్ సందర్శన.....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

సర్వే వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. .ఈనెల 16 నుండి 28 వరకు సర్వేలో పాల్గొనని, వివరాలు నమోదు చేసుకోని నగర వాసుల కోసం కుల గణన సర్వే కొనసాగుతున్నందున ఇందుకోసం ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నమోదు తీరు పరిశీలన లో భాగం గా కమిషనర్ ఆదివారం కాజీపేట సర్కిల్2 లో ఏర్పాటు చేసిన సిటిజన్ సర్వీస్ సెంటర్ ను సందర్శించి వివరాల నమోదు




తీరును పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వాసులు సర్వేలో కచ్చితంగా పాల్గొనాలని ఇందుకోసం సర్వేలో పాల్గొనని వారికోసం ప్రభుత్వం తిరిగి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని నగరవాసులు వినియోగించుకోవడానికి వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు తో పాటు బల్దియా వ్యాప్తంగా 8 కేంద్రాలలో వారి యొక్క వివరాలు సమర్పించేలా ఏర్పాటు చేయడం జరిగిందని, లేదా ఆన్లైన్ సర్వే ఫారం ద్వారా https://seeepcsurvey.cgg.gov.in సైట్ లో నింపి , సంతకం చేసి దగ్గర లో ఉన్న ప్రజా పాలన సేవా కేంద్రాలు అందజేయవచ్చని అన్నారు. ప్రజలలో అవగాహన కోసం ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి సర్వేలో లో వివరాలు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ జి ,రవీందర్ రెవెన్యూ అధికారి యూసుఫోద్దిన్, సూపరిండెంట్ అనిల్ ,ఆర్ ఐ లు దేవరాజ్, రజని, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే లో నమోదు చేసుకొనివారు మీ సేవ కేంద్రాల్లో సమాచారం అందజేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేబల్దియా వ్యాప్తంగా 8 కేంద్రాల ఏర్పాటు...**

**టోల్ఫ్రీ నెంబర్ 04021111111 ను సద్వినియోగం చేసుకోండి....**

**ఈ నెల 16 నుండి 28 వరకు సమాచార నమోదుకు అవకాశం.**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వే లో ఇప్పటివరకు నమోదు చేసుకొని వారు ప్రజా పాలన కేంద్రాల్లో సమాచారం అందజేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ తాళం వేసి ఉన్న ఇళ్లు, ఆసక్తి లేకపోవడం తదితర కారణాల వ ల్లసామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన ఇంటింటి సర్వే హౌస్‌లిస్ట్‌లో ఉండి సర్వే చేయని కుటుంబాలకు ఫిబ్రవరి 16 నుంచి 28 ఫిబ్రవరి వరకు మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 04021111111 కు ఈ నెంబర్ కు ఉ.9 నుండి సా.5 గం. ల మధ్య కాల్ చేసి సమాచారం అందజేయవచ్చునని, లేదా ఆన్‌లైన్ ఫారమ్ డౌన్‌లోడ్: సర్వే ఫారమ్‌ను https://seeepcsurvey.cgg.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోని, నింపి



సంతకం చేసిన తర్వాత, దానిని సమీపంలోని ప్రజా పలాన సేవా కేంద్రంలో సమర్పించవచ్చని, లేదా జీ డబ్ల్యూ ఏం సి కి సంబంధించి ఖాజీపేట సర్కిల్ పరిధి లో ఐదు ప్రజా పాలన సేవా కేంద్రాలు 1) కాజీపేట సర్కిల్ ఆఫీసు నందు, 2), సుబేదారి వాటర్ ట్యాంక్ ఆఫీస్ 3) నక్కలగుట్ట వాడటం ఆఫీస్ 4) అశోక థియేటర్ ఎదురుగా మీ సేవ కేంద్రం 5) నయీమ్ నగర్ మీసేవ కేంద్రం, కాశీబుగ్గ సర్కిల్ పరిధి లో మూడు కేంద్రాలు 1.పోచమ్మ మైదాన్ ఈసేవా కేంద్రం 2.కాశీ బుగ్గ సర్కిల్ ఆఫీస్1 కేంద్రం 3. కరీమా బాద్ ఈ సేవా కేంద్రం లలో సమాచారం అందజేయాలని అన్నారు. ఈ నెల 16 (ఆదివారం) ఐనప్పటికి ప్రజా పాలన కేంద్రాలు పనిచేస్తాయని ఈ అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాఖడే..**

**రూ.7,23,289 పన్ను చెల్లించిన మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యం....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని బల్దియా బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాఖడే అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్ లో గల మెడికోవర్ యాజమాన్యం మున్సిపాలిటీకి చెల్లించాల్సి న ఆస్తి పన్ను రూ.7 లక్షల 23 వేల 289 చెక్ ను ఆదివారం ఖాజిపేట సర్కిల్ కార్యాలయంలో కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భం గా కమిషనర్ బల్దియా వ్యాప్తం గా విద్యాసంస్థలు, హాస్పిటల్ లు వ్యాపార, వాణిజ్య సంస్థలు, గృహాలు ఆస్తి పన్నులు విధి గా సకాలంలో చెల్లించి నగర ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జి,రవీందర్ రెవెన్యూ అధికారి యూసుఫోద్దిన్ సూపరిండెంట్ అనిల్ ఆర్ ఐ లు దేవరాజ్ రజని బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త



# చత్రపతి శివాజీ మహాయోధుడు

**విగ్రహ అవిస్కారణలో. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షుడు నాగుర్లవెంకన్న..**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

ఆరె కుల బాంధవుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణకు హాజరై మాట్లాడారు. విగ్రహ కమిటీ చైర్మన్ మోడీ అధ్యక్షతన సభ నిర్వహించారు. ముందుగా చత్రపతి శివాజీ ఆవిష్కరణ చేసుకొని అరె కులాస్తులు దామెరలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, విగ్రహావిష్కరణకు శ్రమించిన దామెర గ్రామ విగ్రహ కమిటీ, ఆరె సంక్షేమ సంఘ కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. ఆరె కులస్తులతో పాటు అందరికీ ఆరాధ్యుడైన శివాజీ మహరాజ్ స్ఫూర్తిని



అందరూ తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఆరె కులస్తులకు సూచించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అద్భుతమైన శివాజీ విగ్రహాన్ని దామెరలో ఆవిష్కరించిన ఆరె సంఘం కమిటీ వారిని అభినందించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ తమ రాజుగా అభివర్ణించాలని ఛత్రపతి శివాజీని యోధులుగా భావించుకోవాలని పేర్కొన్నారు శివాజీ మహరాజ్ నే తమ నాయకుడిగా పిల్లలు భావిస్తున్నారని చెప్పారు. శివాజీ పుట్టిన కులంలో జన్మించిన ఆరె కులస్తులు అదృష్టవంతులని వెల్లడించారు. అయితే, ఛత్రపతి శివాజీ మహరాజ్ ఒక్క ఆరె కులానికి చెందిన నాయకుడు మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ, ఆరె సంక్షేమ సంఘం ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్‌రావు, సంఘ ఉపాధ్యక్షుడు జెండా రాజేశ్, మండల గౌరవ అధ్యక్షులు సుఖినే సంతాజి, సుక్కిన సుధాకర్ రావు, హింగే ,భాస్కర్, సాంబరావు, కరట్లపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ చరిత్రకారుడు గొప్పయోధుడు...

## ఎస్సై ప్రవీణ్ కుమార్..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల మూలోని దామేరా గ్రామములో ఆదివారం రోజున చత్ర పతి శివాజీ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఈ సందర్భంగా మాట్లాడారు చత్రపతి శివాజీ మహాయోధుడని చత్రపతి శివాజీ నీ ఆయన కొనీయాడుతూ వారు అభివర్ణించారు.. ఈ కార్యక్రమంలో శివాజీ విగ్రహ సాధన కమిటీ విగ్రహ కమిటీ ఆరె కులస్తులు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు

# ఆదర్శ రైతుగా ప్రశంసా పత్రం అందుకున్న కిషన్ రావు

**జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కిషన్ రావు**

*నడికూడ, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :*

ఆకాశవాణి వరంగల్ కేంద్రం లో కిసాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా గత 20 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ, వివిధ పంటలు



పండిస్తూ, అధిక దిగుబడి సాధిస్తున్నందున ఆదర్శ రైతుగా నడికూడ మండలం నర్సాక్కపల్లి గ్రామానికి చెందిన వరికెల కిషన్ రావుకు జిల్లా వ్యవసాయ అధికారులు ప్రశంసా పత్రం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది...ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. వరికెల కిషన్ రావు కు బంధువులు, మిత్రులు, రైతులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## దళిత విద్యార్థి చేతులు నరికేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

ఎగడపల్లి,ప్రభాతవార్త

దళిత విద్యార్థి చేతులు నరికేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పెగడపల్లి లో నాయకులు మాట్లాడుతూ తమిళనాడులోని శివగంగ జిల్లాలో బుల్లెట్ బండి నడిపాడని దళితవర్గానికి చెందిన అయ్యస్వామి అనే డిగ్రీ విద్యార్థిని అదే ప్రభుత్వ కళాశాలకు సంబంధించిన అగ్రవర్ణాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అయ్యస్వామివి రెండు చేతులు నరికి వేసిన నిందితులు ముగ్గురిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ




సమావేశంలో డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్,ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు దీకొండ మహేందర్, శ్రీరాం అంజయ్య,డి.హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెన పురుషోత్తం,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాలే అంజయ్య,బీసీ నాయకులు బొడ్డు రమేష్, తడగొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేసిన అధికారులు

ఎండపల్లి ప్రభాతవా



రైతులకు కెనాల్ నీటిని విడుదల చేయాలి అనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి రైతుల కోరిక మేరకు స్పందించిన ఉన్నతాధికారులు రంగదాముని పల్లి రిజర్వాయర్ నుండి డి 83/ఎ కెనాల్ ద్వారా నీటిని ఎస్సారెస్పీ అధికారులు విడుదల చేశారు, రిజర్వాయర్ లో ఉన్న 12 అడుగుల నీరు ఉందని పూర్తిగా చివరి ఆయకట్టుకు అందే విధంగా అధికారులు చూడాలని చర్లపల్లి గ్రామంలో ఇప్పటికే పంటలకు నీరు సరిగా అందకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని ఎండపల్లి అంబారిపేట కొండాపూర్ గుల్లకోట



పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతుల పంట పొలాల చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని బిజెపి నాయకులు సిగిరి ఆనంద్ పేర్కొన్నారు, కాగా నీటిని విడుదల చేయాలని ప్రజా ప్రతినిధులు,నాయకులు, రైతులు కోరగా ఉన్నతాధికారుల సూచన మేరకు ఎస్సారెస్పీ వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం, ప్రజా ప్రతినిధులు రైతుల సమక్షంలో గేర్ బాక్స్ మరమ్మతులు చేసి నీటి విడుదల చేయడం జరిగింది, నీటి విడుదల పట్ల ప్రజాప్రతినిధులు,చర్లపల్లి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జెల్లా శ్రీనివాస్, లక్ష్మీపూర్ తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు, మాదాసు గంగాధర్, ఆదే మల్లయ్య, సిగిరి మహేష్ ,గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

## గణపతి ఆలయంలో అభిషేకం.

ధర్మపురి ప్రభాతవార్త.



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాల శనివారం అర్చకులు, వేద పండితులు అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి గణపతి ఉపనిషత్తులతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య
### శుక్రవారం తల్లి మృతి
### నేడు పిల్లలు మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం కంబాల హారిక (30) , తన పిల్లలు కృష్ణంత్(10), మా యాంత (8)లకు విషమిచ్చి, తాను విషం తీసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి హారిక శుక్రవారం మృతిచెందగా పిల్లలు ఇద్దరు ఆదివారము ఉదయం చికిత్స



పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పెగడపల్లి ఎస్సై రవి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం హారిక భర్త కంబాల తిరుపతి గత సంవత్సరం నుండి ఒక అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని ఆమెను వివా హం చేసుకుంటానని, వరకట్నం తీసుకురమ్మని వేధించడంతో జీవితంపై విరక్తి చెంది తమ ఇద్దరు పిల్లలతో కలిసి గురువారం సాయంత్రం గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ హారిక శుక్రవారం మృతి చెందగా, ఇద్దరు పిల్లలు ఆదివారం ఉదయం మృతి చెందారు. పిల్లలను మృతదేహాలు పోస్టుమార్టం నిర్వహించి మద్దులపల్లి గ్రామంలోకి తీసుకురావడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. హారిక తల్లిదండ్రులు, బంధుమిత్రులు హారిక భర్త తిరుపతిని మాకు అప్పగించాలని ఆందోళన చేశారు. అక్కడికి మల్యాల సిఐ రవి చేరుకుని తిరుపతిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ చేరుకొని హారిక కుటుంబ సభ్యులను ఓదార్చారు. చట్టం తన పని తను చేసుకుంటుందని, నిందితులు ఎవరైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.1994 95 పదవతరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు 30 ఏళ్లు పూర్తి కావడంతో ఆత్మీయ సమ్మేళనాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు గురువులకు పూలు చల్లుతూ పూర్వ విద్యార్థులంతా స్వాగతం పలికారు.వృత్తి, వ్యాపార,వివాహ రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకోవటంతో ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బాగోగులు తెలుసుకొని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు చాలా ఏళ్ల తర్వాత కలిసిన వారంతా ఆనందంగా ,ఉత్సాహంగా గడిపారు.వివిధ స్థాయి వివిధ రంగాలలో స్థిరపడినవారు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని అన్నారు ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ వల్లే ఇంతటి స్థాయిలో ఉన్నామని పూర్వ విద్యార్థులు అన్నారు.అనంతరం ఉపాద్యాయులు లక్ష్మీకాంతం,సురేందర్ రెడ్డి,జితేందర్ రావు,శ్రీహరి,ఖదీర్ లను పూలదండలు వేసి శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మునిసిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు

ఆలేరు ,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమగ్ర కుటుంబ సర్వేలో ఎవరైతే వారి వివరాలు నమోదు చేసుకొనలేదు వారికి ప్రభుత్వం వారు మరో అవకాశం కల్పించిందని అన్నారు కుటుంబ సర్వేలో ఎవరైతే వివరాలు 16 నుండి 28 వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వారి వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు

## మధ్యప్రదేశ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురి మహిళ మృతి.

ధర్మపురి ప్రభాతవార్త.



కుంభమేళా కోసం బంధువులతో కలిసి వెళ్లిన వెంగల ప్రమీల (56) అనే మహిళ తిరుగు ప్రయాణంలో మధ్యప్రదేశ్ లోని రేవా ప్రాంతంలో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి. ధర్మపురికి చెందిన ప్రమీల ఐదు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి ప్రైవేట్ వాహనంలో కుంభమేళా దర్శనం కోసం ఉత్తర ప్రదేశ్ కు వెళ్లారు. కార్యక్రమాలు ముగించుకొని గురువారం తిరుగు ప్రయాణంలో తాము వస్తున్న కారు ప్రమాదానికి గురికావడంతో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ శనివారం మరణించింది. తన భర్త ఇటీవలే గుండెపోటుతో మరణిండంతో స్థానిక గోదావరి తీరాన కొబ్బరికాయలు విక్రయిస్తూ జీవనం సాగించింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆడ్లూరీ,

ఎండపల్లి, ప్రభాతవార్త,

మండలంలోని గొడిసెలపేట్ గ్రామంలో పలు మృతుల కుటుంబాలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు,వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## శంభునిపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

.కమలాపూర్: ప్రభాతవార్త.

శంభునిపల్లి గ్రామంలో విషాద రహదారి ప్రమాదం జరిగింది, ఫలితంగా ఒక వ్యక్తి మరణించారు. ఆదివారం రాత్రి భావ్ పేట గ్రామానికి చెందిన సబ్బు మధుకర్ తన వాహనంపై నుండి అదుపుతప్పిన ప్రమాదంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.



# అద్దె భవనంలో ఆరోగ్య ఉపకేంద్రం..

## నూతన భవనం వినియోగంలోకి ఇంకెన్నాళ్లు...

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో వెల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం గత కొన్ని యేళ్లుగా అద్దె భవనంలో అరకొర వసతులతో ప్రజలకు వైద్య సేవలను కొనసాగిస్తున్నారు. పచ్చునూర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం సొంత భవనం లేక అద్దె భవనంలో ఏళ్లుగా కొనసాగడంతో గత ప్రభుత్వం గ్రామ బస్టాండ్ సమీపంలో ని వాటర్ ప్లాంట్ పక్కనే ఎన్ హెచ్ ఎం నిధులు రూ. 16 లక్షలతో నూతన భవనాన్ని నిర్మాణం చేపట్టి 02, అక్టోబర్, 2023 నాడు ప్రారంభించారు. ఆనాటి భవన నిర్మాణ కాంట్రాక్టర్, గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి నూతన భవనం నిర్మాణ పనుల్లో భాగంగా నీటి సౌకర్యం, బాత్రూం, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ఆరోగ్య ఉప కేంద్రం భవనం ప్రారంభమైనప్పటికీ వినియోగంలోకి రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆరోగ్య ఉప కేంద్రం అద్దె భవనం రేకులు కావడంతో వేడికి వైద్య సిబ్బంది, ఉప కేంద్రానికి వచ్చే ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇప్పటికైనా గ్రామ ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన ఉప కేంద్రం భవనం లో మిగిలిన అసంతృప్తి పనులను పూర్తిచేసి, నూతన ఉప కేంద్రం గ్రామ ప్రజలకు వినియోగంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# హమ్ లో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి

### ఆర్ అండ్ బీ రోడ్ల పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త: హమ్ (హైబ్రిడ్ అన్యూటి మోడల్) కింద రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట నుంచి మద్దిమల్ల మార్గం, నర్మాల నుంచి కోళ్ల మద్ది, ముస్తాబాద్ నుంచి రాజక్క పేట, గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట మార్గంలోని బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్, తాళ్లపల్లి నుంచి గూడెం, ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట నుంచి సిద్దిపేట వరకు హమ్ కింద రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆర్ అండ్ బి శా ఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల పరిశీలనలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణయ్య డి శాంతయ్య అధికారులు నిఖిల్, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

### మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి

ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సమీపంలో ఓ మతిస్థిమితం లేని మహిళ ఉండగా, కలెక్టర్ తన వాహనాన్ని నిలిపి పరిశీలించారు. ఆమె వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మహిళ అని తెలిపారు. వెంటనే ఆ మహిళకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించాలని వెంటనే తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఆశ్రమానికి తరలించి సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఆ మతిస్థిమితం లేని మహిళను సఖి వాహనంలో సిరిసిల్లకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. మండేపల్లి లోని వృద్ధాశ్రమానికి తరలించారు.





# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళల కురక్షణ భరోసా



### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణం శ్రీనగర్ కాలనిలో బాధిత మహిళలు , బాలికలకు వైద్యం,కౌన్సి లింగ్,అన్ని రకాల సేవలు అందించడంతో పాటు పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం భరోసా సెంటర్ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహల్ అన్నారు. ఆదివారం భరోసా కేంద్రం వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే ముందంజలో ఉన్నామని తెలిపారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు,ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు.హింస, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు ఇటువంటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు.లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ లు కృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఏ.ఓ పద్మ, డిసిఆర్బి ఎస్.ఐ జ్యోతి, ఎస్.ఐ లు అశోక్,వృద్వీందర్ ,భరోసా సెంటర్ కోఆర్డినేటర్ శిల్ప, లీగల్ సపోర్ట్ అధికారి అనంత, సపోర్ట్ అధికారి స్వభావతి, వెన్నెల, రిసెప్షనిస్ట్ మల్లీశ్వరి, పవణిత పాల్గొన్నారు



# అన్న చారిటేబుల్ ట్రస్ట్ సేవలు.. సమాజానికి ఆదర్శం..

### సాముహిక వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ఈ ఆధునికి సమాజంలో స్వాతంత్ర్యం వచ్చి 78వసంతాలు గడిచిపోతున్న ఎన్ని పంచవర్ష ప్రణాళికలు అమలు చేస్తున్న దేశంలో ప్రజలు పాలక ప్రభుత్వాలు ఆశించినంత స్థాయిలో అభివృద్ధి చెందలేకపోతున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడానికి విద్య, వైద్యంతో పాటు నేటి సమకాలీన వివాహ వేడుకలు ఆ కుటుంబాలను ఆర్థికంగా ఛిద్రం చేస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇలాంటి తరుణంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణానికి చెందిన పత్తి కృష్ణారెడ్డి, ఆయన సతీమణి అనిత దంపతులు కృష్ణారెడ్డి తండ్రి పేరున అన్న చారిటేబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, నిరుపేద, పేద కుటుంబాలకు అన్ని రంగాలలో అందరికి మేమున్నమంటూ అన్ని విదాలు సేవలు అందిస్తున్నారు. అందులో భాగంగానే అపర అయోధ్యగా పిలువబడుతున్న ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, అనిత దంపతులు 11 నిరుపేద జంటలకు సాముహికంగా ఉచిత కళ్యాణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పురోహితులు శేషం వంశీధర చార్యులు, శేషం రామాచార్యుల ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య ఘనంగా జరిగిన ఈ సామూహిక వివాహ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ తండ్రి పేరున అన్న చిరిటేబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భారం పడకుండా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలోనే పెళ్లిళ్ల చేసుకునే దంపతులకు బంగారం మంగళసూత్రాలు, వెండి మట్టెలు, పట్టు వస్త్రాలు పెళ్లికి కావల్సిన సకల వసతులు కల్పించి, ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి దంపతులను ఒడితల ప్రణవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, సుంకరి రమేష్, పెద్ది కుమార్, పి రామారావు, ఎక్కటి సంజీవరెడ్డి, జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు బచ్చు భాస కర్, ముక్క శివకుమార్, అయిత యుగేందర్, ముక్క శ్రీనివాస్, సరిత మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం, కొల్లూరి కిరణ్, పుష్పలత, పుల్లూరి రాధలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. వివాహానికి హాజరైన సుమారు 500మందికి భోజనాలు ఏర్పాటు చేసారు.

### పేదలకు కష్టం వస్తే.. అన్న చారిటేబుల్ ట్రస్ట్ నిలువ నీడగా ఉంటుంది.. కృష్ణారెడ్డి

హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో నిరుపేద మధ్య తరగతి ప్రజలకు ఆరోగ్య పరంగా, విద్య పరంగా, వివాహాల పరంగా ఏ చిన్న కష్టం వచ్చిన అన్న చారిటేబుల్ ట్రస్ట్ వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలువ నీడగా ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు పత్తి కృష్ణారెడ్డి వారికి భరోసా ఇచ్చారు. రేపు రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో అనారోగ్యం పాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేద ప్రజలకు అన్న చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రేపు రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండల కేంద్రాలలో, పట్టణాలలో, ప్రధాన కూడళ్లలో సురక్షితమైన మంచినీటి సరఫరా చేస్తామని కృష్ణారెడ్డి అభయం ఇచ్చారు. ట్రస్ట్ ఏర్పాటు కృషి చేసిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్‌కు, కాంగ్రెస్ పార్టీ నేతలకు, ప్రజలకు ధన్యావాదాలు తెలిపారు.



